www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
మంగళవారం 15 ఏప్రిల్ 2025
సంపుటి :06 సంచిక : 314 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## ఎస్సీ వర్గీకరణ బిల్లు జీ ఓ తొలి కాపీ ని సీఎం కు అందించిన మంత్రివర్గ ఉప సంఘం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 14: సామాజిక న్యాయం కోసం అందరికీ సమానఅవకాశాలనుకల్పించాలన్న లక్ష్యంతో, డా. బీఆర్ అంబేద్కర్ జయంతి నాడు ప్రజా ప్రభుత్వం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి 2 లో..

- ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు
- జూన్ 2 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి
- సాంకేతిక సమస్యలు రాకుండా అధ్యయనం
- కొత్త పోర్టల్ ప్రారంభించిన సీఎం రేవంత్
- ధరణి ఓ పీడకల లాంటిదని సీఎం విమర్శలు



# ధరణి స్థానంలో భూభారతి



**ధరణికి చెల్లుచీటీ పలికిన ప్రభుత్వం భూభారతి తసుకొచ్చింది. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శిల్పకళా వేదికగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'భూభారతి' పోర్టల్ ప్రారంభమైంది. తొలుత ఈ కార్యక్రమాన్ని మూడు మండలాల్లో అమలు చేయనున్నారు. జూన్ 2వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు స్వీకరించి, తగిన మార్పులు చేయాలని ఇప్పటికే రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఈ పోర్టల్‌ను ఎప్పటికప్పుడు ఆధునీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్,మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, మంత్రులు ఉత్తమ్,పొంగులేటి, పొన్నం,జూపల్లి ,మేయర్ గద్వాల విజయలక్ష్మీ పలువురు నేతలు, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు.**

హైదరాబాద్,ఏప్రిల్14( వెలుతురు): పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ.. ధరణి రాష్ట్ర రైతులకు ఒక పీడ కల లాంటిదని అభివర్ణించారు. ధరణి పోర్టల్‌తోనే తహసీల్దార్‌పై పెట్రోల్ పోసి హత్య చేసే పరిస్థితి తలెత్తిందన్నారు. గత 65 ఏండ్లుగా భూములకు సంబంధించిన వివరాలను రెవిన్యూ సిబ్బందే కాపాడారు.. కానీ గత బీఆర్ఎస్ పాలకులకు ధరణి వచ్చాకే రెవిన్యూ సిబ్బంది దొంగలుగా కనిపించారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ సిబ్బందిని దొంగలుగా చూపి వేలాది ఎకరాలను కొల్లగొట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన భూచట్టాలను ఉన్నఫళంగా తొలగించి.. ధరణి పోర్టల్ తీసుకొచ్చారని.. ధరణితో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. ధరణి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి అన్ని వివరాలను పొందుపరిచిందని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని 69 లక్షల కుటుంబాలకు అంకితం చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో 100 ఏళ్లు భూముల కోసమే పోరాటం జరిగిందని.. నిజాంకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య పోరాటం చేశారని గుర్తు చేశారు. పాదయాత్ర సమయంలో రాష్ట్రంలోని భూసమస్యలు తెలుసుకున్నానని.. అప్పుడే ధరణి స్థానంలో కొత్త వ్యవస్థ తీసుకురావాలని నిర్ణయించుకున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 2 లో..

# అంబేద్కర్ రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి

### అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన సీఎం

### ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు రాజ నర్సింహ, ప్రభాకర్ లు ఇతర ప్రముఖులు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 14: భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుని విగ్రహానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు దామోదర రాజనర్సింహ , పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, పలువురు నేతలు పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక సమానత్వ సందేశాన్ని స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు,భారత రాజ్యాంగ పితామహుడు డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి దళిత జాతికి పండుగ అన్నారు,"భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘ సంస్కర్తగా విశేష కీర్తి పొందిన డా. అంబేద్కర్ కు భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు అందించడం అనేది





ఎంతో అభినందనీయం" అని తెలిపారు.రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని సీఎం కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. మహాశయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల 2 లో..

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి ని ఘనంగా నిర్వహించిన పార్లమెంట్ సభ్యులు గేడెం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 14: బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం మనకెన్న అవకాశాలు కల్పించిందని వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పార్లమెంట్ సభ్యులు గేడెం నగేష్ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు 2 లో..



# చంపినోడే సంతాప పెట్టినట్లుంది

- అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించిందే కాంగ్రెస్,
- ఆయనపై కుట్ర చేసి రెండు సార్లు ఓడించిందే డూప్లికేట్ గాంధీ కుటుంబం,
- ఇయాళ జయంతి ఉత్సవాలు పండుగలా నిర్వహించాలనడం విడ్డూరం,
- తక్షణమే బడుగు, బలహీనవర్గాలకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలి,
- అంబేద్కర్ జీవితమే మాకు స్ఫూర్తి,
- అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్న మోదీ సర్కార్,
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్....,
- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్ లతో కలిసి అంబేద్కర్ కు నివాళి

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పండుగలా నిర్వహించాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించడం హాస్యాస్పదమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. "కాంగ్రెస్ తీరు ఎట్లుందంటే చంపినోడే సంతాప పెట్టినట్లుగా ఉంది"అని పేర్కొన్నారు. అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించిందే కాంగ్రెస్. ఆయనపై కుట్ర చేసి



రెండుసార్లు ఓడించిందే కాంగ్రెస్. ఆయనకు భారతరత్న ఇవ్వకుండా అవమానించడమే కాకుండా ఆయనను ఓడించిన వ్యక్తికి పద్మభూషణ్ ప్రదానం చేసిందే కాంగ్రెస్. అట్లాంటి పార్టీ ఇయాళ అంబేద్కర్ జయంతిని పండుగలా నిర్వహించాలనడం సిగ్గుచేటు. తక్షణమే బడుగు, బలహీనవర్గాల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలి"అని వ్యాఖ్యానించారు.

అంబేద్కర్ జయంతి సందర్భంగా 120 దేశాల్లో ఉత్సవాలను నిర్వహిస్తున్నాం. అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేయడమంటే ఆయన జీవిత చరిత్రను గుర్తు చేయడం, ఆయన బాటలో నడవడమే. అణగారిన వర్గాల ఆత్మగౌరవ పతాక 2 లో..

# బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు సాధనే అంబేద్కర్ నివాళి

- గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ.



హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14: సోమవారం రోజున హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలు, ఈ సందర్భంగా సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మన్ యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకట రమణ, గౌడ ఐక్యసాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం చట్టబద్ధత చేస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో 9 వ షెడ్యూల్ లో కేంద్ర ప్రభుత్వం చేర్చకుండా బీజేపి కుట్ర చేస్తోందని విమర్శించారు.. తక్షణమే పార్లమెంటులో తీర్మానం చేసినప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సూగూరి దుర్గయ్య గౌడ్, బీసీ జనసైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేశ్వర్ గౌడ్, పోతగాని ఐలయ్య గౌడ్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



## దేశం కోసం పోరాడిన వారిని విస్మరించిన కాంగ్రెస్

- శంకర్ నారాయణ్‌ను పట్టించుకోని ఆనాటి ప్రభుత్వం
- విమర్శలు గుప్పించిన ప్రధాని మోడీ
- సినిమా గురించి స్పందించిన అజయ్ దేవగణ్



చండీఘడ్,ఏప్రిల్14( వెలుతురు): దేశం కోసం పోరాడిన ఎందరినో కాంగ్రెస్ పట్టించుకోలేదని ప్రధాని నరేంద్రమోదీ విమర్శించారు. కేరళకు చెందిన న్యాయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు చెట్టూర్ శంకరన్ నాయర్‌ను ఉద్దేశించి ఆయన స్పందించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ ధైర్యవంతుడైన 2 లో..

## పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేద్కర్

- ఆయన ఆలోచనా విధానాలే దేశానికి శ్రీరామరక్ష
- అంబేద్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం
- దళితులకు అభయహస్తం ఎప్పుడిస్తారో చెప్పాలి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్



హైదరాబాద్,ఏప్రిల్14( వెలుతురు): కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని 2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## అంబేద్కర్ రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి

పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం అవిరాళ కృషి చేస్తోందని సిఎం చెప్పారు. డాక్టర్ అంబేద్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్యను, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బాబాసాహెబ్ స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి పాటుపడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

**అంటరానితనం నిర్మూలన కోసం పోరాటం చేసిన అంబేద్కర్ : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

సమాజంలో అంటరానితనం నిర్మూలనకి అక్షరమనే ఆయుధాన్ని ఎక్కుపెట్టిన దార్శనికుడు, అంబేద్కర్ అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు, అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు, అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి. న్యాయ, సామాజిక, ఆర్థిక, ఆధ్యాత్మిక, తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి. రాజకీయ,ప్రజాస్వామ్య, సాంఘిక వ్యవస్థలకు దిక్సూచి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని భట్టు తెలిపారు, సోమ వారం నాడు ఆ మహనీయుడి జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద వారి విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కలిసి భట్టి నివాళులు అర్పించడం జరిగింది ఆ మహనీయుడి ఆశయ సాధనలో భాగంగా నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక న్యాయ సాధికారత లక్ష్యంగా ప్రజా పాలన సాగిస్తున్నామనీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు,

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి ని ఘనంగా నిర్వహించిన పార్లమెంట్ సభ్యులు గేడెం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

చేసిన అనంతరం ఆయన మాట్లాడారు ప్రపంచంలో ఎక్కడా లేని రాజ్యాంగం భారతదేశంలో ఉందని ఆయన అన్నారు అంబెద్కర్ జయంతిని పల్లె పట్నం అనే తేడా లేకుండా జరుపుకోవడం సంతోషం అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేలా దేశ ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని ఆయన అన్నారు అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన బాధ్యత మన పైన ఉందని ఆయన అన్నారు.. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్. ఆకుల ప్రవీణ్ సుభాష్ దరం పాల్ సతీష్ మహేందర్ జోగుదవి వేద వ్యాస్ కృష్ణ యాదవ్ సూర్య కిరణ్ ముకుందరావు తదితరులున్నారు

## చంపినోడే సంతాప పెట్టినట్లుంది

అంబేద్కర్. ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం. ఒక్కపూట తింటూ ఉన్నత చదువు కోసం తన పదేళ్ల జీవితాన్ని బరోడా మహారాజ్ వద్ద ఫణంగా పెట్టి చదువు గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేసిన మహోన్నతుడు అంబేద్కర్.అంబేద్కర్ భిక్షవల్లే ప్రధాని కాగలిగానని మోదీ అన్నారంటే వారి గొప్పతనం ఏమిటో అర్థం చేసుకోవచ్చు. అంబేద్కర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పార్టీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జీ, పార్టీ ముఖ్య నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. బండి సంజయ్ ఏమన్నారంటే...కాంగ్రెస్ అంబేద్కర్ జయంతిని నిర్వహించడమంటే చంపినోడే సంతాప సభ పెట్టినట్లుగా ఉంది. కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీనవర్గాలకు క్షమాపణ చెప్పాలి. ఎందుకంటే అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించిందే కాంగ్రెస్ పార్టీ. పార్లమెంట్ లో రిజర్వేషన్ల విధానాన్ని వ్యతిరేకించిన పార్టీ కాంగ్రెస్. అంబేద్కర్ ను రెండుసార్లు కుట్ర చేసి ఓడించిన పార్టీ కాంగ్రెస్. అంబేద్కర్ ను ఘోరంగా అవమానించిన డూప్లికేట్ గాంధీ కుటుంబమే ఇయాళ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని చెప్పడం విడ్డూరం. శ్యామాప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఆలోచనా విధానాన్ని బలపర్చిన వ్యక్తి అంబేద్కర్. దేశ విభజనను, జమ్మూకాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తిని వ్యతిరేకించారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు బీజేపీ తూ.చ తప్పకుండా క్రుషి చేస్తున్న ప్రభుత్వం నరేంద్రమోదీదే... భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేసింది. దళితుడైన రామ్ నాథ్ కోవింద్, ఆదివాసీ ముర్మును రాష్ట్రపతి పదవితో గౌరవించింది. 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు కేబినెట్ లో చోటు కల్పించింది. NCBC (జాతీయ బీసీ కమిషన్) కు రాజ్యాంగ బద్ధత కల్పించింది. ఏటా 1.25 లక్షల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా మారుస్తోంది. బీజేపీ క్రుషితోనే అంబేద్కర్ కు భారతరత్న అవార్డుతో గౌరవమిచ్చింది. అంబేద్కర్ స్మారక స్టాంపు, బిల్లుల విడుదల. పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటం, సుప్రీంకోర్టు, న్యాయమంత్రిత్వ శాఖలో విగ్రహాల ఏర్పాటు చేసిన ఘనత బీజేపీదే. 2023లో నారీ శక్తి వందన్ బిల్లు (33% రిజర్వేషన్లు) ప్రవేశపెట్టడం... ఆర్టికల్ 370 రద్దు చేయడం బీజేపీ ఘనతే. అంబేద్కర్ స్ఫూర్తితో శక్తివంతమైన సమాజం కోసం అహర్నిశలు పాటుపడుతున్న నరేంద్రమోదీ ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నా...


## దేశం కోసం పోరాడిన వారిని విస్మరించిన కాంగ్రెస్

జాతీయవాది అయిన శంకరన్ నాయర్‌ను పక్కనపెట్టింది. హరియాణా, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌లోని ప్రతి బిడ్డ శంకరన్ నాయర్ గురించి తెలుసుకోవాలని మోదీ అన్నారు. హస్తం పార్టీ వారసత్వ రాజకీయాల్లోనే నిమగ్నమైపోయిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ కొందరు గొప్ప వ్యక్తులను నిర్లక్ష్యం చేసిందని వారిలో శంకర్ నాయర్ కూడా ఒకరని భాజపా నాయకుడు రాజీవ్ చంద్రశేఖర్ పోస్ట్ పెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజా స్పందన వచ్చింది. 1919 జలియన్ వాలాబాగ్ ఊచకోత తర్వాత వైస్రాయ్ కార్యనిర్వాహక మండలికి నాయర్ రాజీనామా చేశారు. ఇదే అంశంపై ఇదివరకు సినీ నటుడు అక్షయ్ కుమార్ స్పందించారు. రాజకీయ నాయకులు 'కేసరి 2' ని ఉద్దేశించి చేసే కామెంట్స్ గురించి తాను మాట్లాడాలనుకోవడం లేదన్నారు. నేను చరిత్రకారుడిని కాదు. నటుడిని మాత్రమే. ఈ సినిమాపై ఎవరెవరో చెప్పే మాటలు వినాలనుకోవడం లేదు. మేము గొప్ప సినిమాను ప్రజలకు అందించాలనుకుంటున్నాం. అలాగే ఈ చిత్రాన్ని పుస్తకం ఆధారంగా తెరకెక్కించాం. జలియన్ వాలాబాగ్‌పై ఎన్నో కథలు విన్నాం. అన్ని విషయాల గురించి తెలుసుకున్న తర్వాతే దీన్ని రూపొందించాం. మా తాతయ్య ఈ ఊచకోతకు ప్రత్యక్ష సాక్షి. ఆయన చిన్నప్పటినుంచి దీని గురించి నాకు ఎన్నో కథలు చెప్పారు. అందుకే ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకమైనది. అందుకే ఈ సినిమాలో భాగం కావాలనుకున్నాను అని తెలిపారు. అక్షయ్ ఈ సినిమాలో శంకరన్ నాయర్ పాత్రలో నటించారు. జలియన్ వాలాబాగ్ ఊచకోత తర్వాత బ్రిటీష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన న్యాయవాదిగా కనిపించనున్నారు.

## మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు ముమ్మరం

- రాజ్‌కసిరెడ్డి ఇళ్లు, కార్యాలయాలలో తనిఖీలు

హైదరాబాద్,ఏప్రిల్14( వెలుతురు):



వైకాపా హయాంలో ఎపిలో జరిగిన మద్యం కుంభకోణంపై సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. మద్యం కుంభకోణంలో నాటి ప్రభుత్వ పెద్దల తరపున అన్నీ తానై వ్యవహరించారనే అభియోగాలు ఎదుర్కొంటు-న్న కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి (రాజ్ కసిరెడ్డి)కి చెందిన ఇళ్లు, కార్యాలయాల్లో సిట్ బృందం సోదాలు చేస్తోంది. హైదరాబాద్‌లోని మూడు ప్రాంతాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేపట్టారు. కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డికి ఇప్పటివరకు మూడుసార్లు నోటీ-సులు ఇచ్చినా ఆయన బేఖాతరు చేశారు. విచారణకు రాకుండా పరారయ్యారు. మద్యం కేసులో విచారణకు హాజరుకావాలంటూ మార్చి 28, 29వ తేదీల్లో వరుసగా రెండుసార్లు సిట్ నోటీ-సులిచ్చినా ఆయన పట్టించుకోలేదు. ఈ కేసులో తనకు ఏ ప్రాతిపదికన నోటీ-సులిచ్చారో చెప్పాలంటూ .. సిట్ నోటీసుల్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారు. వాటిలో తాము జోక్యం చేసుకోబోమని కోర్టు స్పష్టం చేసింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు విచారణకు హాజరయ్యేందుకు రాజ్ కసిరెడ్డికి తగినంత సమయమిస్తూ ఏప్రిల్ 9న విచారణకు రావాలంటూ ఏప్రిల్ 5న సిట్ అధికారులు మూడోసారి నోటీ-సులిచ్చారు. ఈసారి కూడా ఆయన విచారణకు రాలేదు. ఫోన్లు స్విచ్చాఫ్ చేసేసి పరారైపోయారు.

# ధరణి స్థానంలో భూభారతి

ప్రభుత్వం వచ్చాక ధరణిని బంగళాఖాతంలో వేస్తామని అనాడే చెప్పాం.. చెప్పినట్లుగానే అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను తీసేసి దాని స్థానంలో భూభారతి తీసుకొచ్చామన్నారు. వివిధ రాష్ట్రాల్లో భూచట్టాలను పరిశీలించాకే భూభారతి చట్టం రూపొందించామని తెలిపారు. అన్ని వర్గాల నుంచి సలహాలు తీసుకున్నాకే దీనిని ప్రారంభించామన్నారు. పైలెట్ ప్రాజెక్ట్‌గా 4 మండలాలను తీసుకున్నామన్నారు. ప్రతీ గ్రామంలో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించామన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే రెవెన్యూ సిబ్బంది ముఖ్యం. రెవెన్యూ సిబ్బందిని మా ప్రభుత్వం 100 శాతం నమ్ముతుందని పేర్కొన్నారు. తాము చేసే తప్పులకు రెవెన్యూ సిబ్బందిని బలి చేసే సంస్కృతికి మేం వ్యతిరేకమని స్పష్టం చేశారు. గత సీఎం కేసీఆర్ రెవెన్యూ శాఖను ఎలా దూషించారో చూశాం. ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేశారు. కానీ రెవెన్యూ సిబ్బంది ఆత్మగౌరవమే మా ఆత్మగౌరవమని అన్నారు. 69 లక్షల మందికి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ శాఖ రెండు కళ్లలాంటివన్నారు. మనుషులకు ఆధార్ మాదిరిగా భూములకు భూదార్ అని అన్నారు. భూమి హద్దులు నిర్ణయించేంది రెవెన్యూ సిబ్బందేనని.. భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా రెవెన్యూ సిబ్బంది చూసుకోవాలని సూచించారు. రైతులు పిలిచి భోజనం పెట్టి మాట్లాడేలా రెవెన్యూ సిబ్బంది తీరు ఉండాలని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు ప్రతి మండలంలో పర్యటించాల్సిదేనన్నారు.

ఇకపోతే ప్రయోగాత్మకంగా 3 మండలాల్లో ఈ పోర్టల్‌ను అమలు చేయనున్నారు. జూన్ 2 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు స్వీకరించి, తగు మార్పులు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఎప్పటికప్పుడు పోర్టల్‌ను అప్‌డేట్ చేయనున్నారు. 566 రైతువేదికలలో భూ భారతి పోర్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ చేశారు. భూ భారతి అమలుకు పైలట్ ప్రాజెక్ట్ గా నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్, రంగారెడ్డి జిల్లాలోని కీసర, సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇన్నాళ్లు ధరణి పోర్టల్‌లో జరిగిన వ్యవసాయ భూముల అమ్మకాలు, కొనుగోళ్లు.. ఇకపై భూభారతి పోర్టల్‌లోనే జరగనున్నాయి. గతంలో ధరణి తీసుకొచ్చిన సమయంలో భూముల లావాదేవీలకు కొన్నిరోజుల పాటు ఆటంకం ఏర్పడగా, ఈసారి అలాంటి ఇబ్బందులేవీ లేకుండా ప్లాన్ చేశారు. ధరణిలో ఎలాంటి సేవలు అందాయో, ఇప్పుడు అవన్నీ భూభారతిలోనూ యథావిధిగా అందనున్నాయి. భూములకు సంబంధించి తాజా సమాచారం అలాగే ఉండనుంది. ఎలాంటి మార్పులు ఉండవు. అయితే రైతులకు అర్థమయ్యేలా ఇంతకుముందు ఉన్న 33 మాడ్యుల్స్‌ను ఆరుకు కుదించారు. యూజర్ ఫ్రెండ్లీగా వెబ్ పోర్టల్‌ను తీసుకురావడమే కాకుండా ఇతర టెక్నికల్ సమస్యలను తొలగించారు. భూభారతి చట్టాన్ని పోయినేడాది డిసెంబర్‌లో ప్రభుత్వం తీసుకొచ్చింది. దీన్ని అమలు చేసేందుకు అవసరమైన గైడ్‌లైన్స్ రెడీ చేసి, ఏప్రిల్ 14 నుంచి దశలవారీగా అమలు÷-లోకి తీసుకుని వచ్చింది. చట్టంలోని అన్ని అంశాలను ఒకేసారి అమలు చేస్తే మళ్లీ సమస్యలు వచ్చే అవకాశం ఉందని భావించిన ప్రభుత్వం.. ఒక్కొక్కటిగా అమలు చేయాలని నిర్ణయించింది. ఈ చట్టంలో మొత్తం 23 అంశాలు ఉన్నాయి. ప్రతి సెక్షన్ అత్యంత కీలకంగా ఉంది. ప్రతిదీ వెబ్ పోర్టల్‌కు లింక్ చేయాల్సి ఉంటుంది. దీంతో ముందుగా సులువుగా ఉన్న వాటన్నింటినీ అమలు చేయనున్నారు. ఆ తర్వాత టెక్నాలజీని జోడించి, ఒక్కోదాన్ని అమలు చేసుకుంటూ వెళ్లనున్నారు. ఇప్పుడైతే రాష్ట్రవ్యాప్తంగా పోర్టల్ అందుబాటు-లోకి వస్తుంది. ఇకపై అందులోనే భూముల కొనుగోళ్లు, అమ్మకాలు జరుగుతాయి.. అయితే భూభారతి చట్టం అమలు, పోర్టల్ నిర్వహణలో ఏమైనా ఇబ్బందులు వస్తున్నాయా? అనేది తెలుసుకునేందుకు మూడు మండలాల్లో అధ్యయనం చేయనున్నారు. ఇందుకోసం నల్గొండ జిల్లాలోని తిరుమలగిరి సాగర్ రంగారెడ్డి జిల్లాలోని కీసర, సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ మండలాల్లో వంద శాతం భూసమస్యలను పరిష్కరించే విధంగా ముందుకెళ్తున్నది. ఇంతకుముందు ధరణిలా కాకుండా రైతులు తమ భూమి వివరాలను తేలిగ్గా తెలుసుకునేలా భూభారతి పోర్టల్ రూపొందించారు.

# పటిష్ట రాజ్యాంగానికి పునాది వేసిన అంబేద్కర్

వెల్లడించారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా.. 12 రూపాయలు కూడా ఇవ్వరని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీ-ఆర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చా రన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నామంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు. అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టు-గా కొందరు ఆయనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తారు. స్వాతంత్యం÷-ర కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితోపాటు- కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్యానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు, కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనడం తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాడు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అన్నారు. అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం బోధించు, సమీకరించు, పోరాడు అనే తత్వాన్ని అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిందే కేసీఆర్. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచి లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, వారికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- ఆవశ్యకతను బోధిస్తూ, వివరిస్తూ, తెలంగాణకు అన్యాయం జరిగితే పోరాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యంగం ఆధారంగా రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్. అలా సాధించుకున్న రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యక్రమాలు అమలుచేశారు. బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వంలో వేలాది మంది పిల్లలను అమెరికా పంపించాం, లక్షలాది పిల్లలను పటిష్టమైన పునాదివేశాం. 1022 పాఠశాలలు పెట్టి, ఒక్కో విద్యార్థిపై నెలకు రూ.10 వేలు, సంవత్సరానికి లక్షా 25 వేలు ఖర్చుపెట్టి ప్రపంచంతో పోటీ- పడేలా తయారుచేసి అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్. గురుకులాలు మాత్రమే కాదు, పదేండ్ల కాలంలో 7 వేల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు ఇచ్చి విదేశీ విద్య అభ్యసించడానికి తెలంగాణ నుంచి పంపించాం. రాజకీయాల్లో అప్పుడుఅప్పుడు ఓడుతాం.. గెలుస్తాం. అవన్నీ ఒక విషయం కాదు. కానీ కేసీఆర్ లాంటి సాహసి, స్వాప్నికుడు, దమ్మున్న నాయుడు మాత్రమే దళితబంధులాంటి కార్యక్రమాన్ని ఆలోచన చేయగలుగుతాడు. రాజకీయాలు ఆలోచించి లాభనష్టాలు బేరీజు వేసుకుని ఇస్తే సీట్లు- వస్తయా, ఇయ్యకపోతే సీట్లు- వస్తయా అని ఆలోచించేటోనికి అర్థంకూడా కాదు. ఎందుకంటే ఒక రైతుబంధు పెట్టాలన్నా ఖలేజా ఉండాలి. దళితబందు పెట్టాలన్నా, పేదవాడికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పాలన్నా దమ్ముండాలి. ఆ దమ్మున్న నాయకుడే కేసీఆరే. వెయ్యి మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే మొదలైతది. ఆ వెయ్యి మైళ్ల ప్రయాణానికి భారతదేశ స్వాతంత్యానంతరం మొదటిసారి ఒక స్వాప్నికుడిలా ఆలోచించి దళితులు ధనికులు ఎందుకు కావొద్దని ఆలోచించిన నాయకుడు కేసీఆర్. దళితబంధు పథకంతో లక్షలాది మంది జీవితాలను మార్చలేకపోవచ్చు. కేసీఆర్ లాంటి నాయకుడి చేతిలో అపరిమితమైన వనరులు ఉంటే చాలా చేస్తుండే. కానీ పరిమితమైన వనరులతో ఉన్నంతలో ఏడాదికి ఇన్ని వేలమందికి అని దళితబంధు పథకం తెచ్చినం. దానికి విపరీత అర్థాలు తీసి కొందరు చిల్లరగాళ్లు రాజకీయ లబ్ధి పొందొచ్చు. కానీ దళితబంధులాంటి పథకం ప్రవేశపెట్టినందుకు కేసీఆర్ సైనికుడిగా గర్వపడుతున్నా. వారికి సెల్యూట్ చేస్తున్నా. అంబేద్కర్ పేరువాడుకుని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని అడగాలి. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ పేరుతో దళితులకు రూ.12 లక్షలు ఇస్తామని చేవెళ్లలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో చెప్పించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డిని అడుగుతున్నా రెండు బడ్జెట్లు- పెట్టినవ్. ఇంకెప్పుడిస్తవ్ అంబేద్కర్ అభయ హస్తం. రూ.12 లక్షలు కాదుకదా రూ.12 కూడా ఇవ్వడని అందరికీ అర్థమైపోయింది. డబుల్ బెడ్‌రూమ్ పథకం కింద ఎస్సీ ఎస్టీలకు రూ.6 లక్ష ఇస్తానని చెప్పిండు. బాబాసాహెబ్ జయంతి సందర్భంగా నీ రూ.6 లక్షల మాట ఏమైందని అడుగుతున్నా. ఖర్గే ఎక్కడున్నడు, రాహుల్ గాంధీ ఎక్కడున్నడు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో మీరు చెప్పిన కథలన్నీ ఏమైనయ్. ఎస్సీ, ఎస్టీలకు 28 శాతం ప్రభుత్వ కాంట్రాక్టుల్లో వాటా కలిపిస్తామని చెప్పారు.. ఇకెందుకు చేయలేదు రేవంత్ రెడ్డి?. అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పిన హామీ ఏమైంది?. ఎస్సీ, ఎస్టీలకు విద్యాజ్యోతిల పథకం కింద 10వ తరగతి పాస్ అయితే రూ.10 వేలు, ఇంటర్ పాస్ అయితే రూ.15 వేలు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే రూ.25 వేలు, పీజీ చేస్తే లక్ష, పీహెచ్డీలు చేస్తే రూ.5 లక్షలు ఇస్తామన్నారు.. ఏమైందని నేడు అడుగుతున్నా. రేవంత్ రెడ్డి దళిత సమాజానికి, ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మోదీ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వం. పేదలకు రూ.2000 పెన్షన్ ఇస్తే, రుణమాఫీ చేస్తే, ఉచిత కరెంట్ ఇస్తే మోడీకి నచ్చదు కానీ రూ.16.50 లక్షల కోట్లు- పెద్ద పెద్ద కార్పొరేట్లకు మాఫీ చేస్తే మోదీకి నచ్చుతుంది. తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ తుఫాన్ వేగంతో అధికారంలోకి వస్తుందని కేటీఆర్ అన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో రక్తమోడిన రోడ్లు

- వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి
- కడప జిల్లాలో ముగ్గురు..జనగామ జిల్లాలో ముగ్గురు దుర్మరణం

జనగామ/కడప,ఏప్రిల్14( వెలుతురు):

తెలుగు రాష్ట్రాల్లో రోడ్లు రక్తమోడాయి. వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఒంటిమిట్ట నడింపల్లి వద్ద జీపు అతివేగంగా వచ్చి.. ఆర్టీసీ బస్సుతో పాటు పోలీస్ వాహనాన్ని ఢ కోట్టింది. ప్రమాదంలో జీపులో ఉన్న ముగ్గురు వ్యక్తులు ఘటన స్థలంలోనే మృతి చెందారు. మూడు వాహనాలు ఢీ కొని ముగ్గురు అక్కడిక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతి వైపు నుంచి మితిమీరిన వేగంతో వచ్చిన స్కార్పియో వాహనం.. ఆర్టీసీ బస్సు, పోలీసు రక్షక వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ఘటనలో స్కార్పియోలో ఉన్న ముగ్గురు వ్యక్తులు అక్కడిక్కడే మృతి చెందారు. మృతులను నంద్యాల జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన వారిగా గుర్తించారు. పోలీసు వాహనంలో ఉన్న కానిస్టేబుల్ రఘునాథరెడ్డితోపాటు- డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని కడప రిమ్స్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. స్కార్పియో వాహనం నుజ్జునుజ్జయింది. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఒంటిమిట్ట, రాజంపేటకు చెందిన పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని ప్రమాదంపై ఆరా తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇకపోతే తెలంగాణలోని జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది. స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవాపూర్ శివారు జాతీయ రహదారిపై లారీని వెనక నుంచి కారు ఢీకొట్టింది. ప్రమాద ధాటికి కారు నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వాహనదారులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు ప్రమాద స్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. హనుమకొండ నుంచి హైదరాబాద్ కియా కారు వెళుతున్నట్లు- పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు


### ఎస్సీ వర్గీకరణ బిల్లు జీ ఓ తొలి కాపీ ని సీఎం కు అందించిన మంత్రివర్గ ఉప సంఘం

మంత్రివర్గ ఉపసంఘం జీవో తొలి కాపీని అందజేసింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , దామోదర రాజనర్సింహ , పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి , ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అఖ్తర్ , ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ , పోరిక బలరాం నాయక్ , ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## గచ్చీబౌలి భూముల ప్రధాని అసత్యాలు

- వివరాలు తెలుసుకోకుండా విమర్శలు
- మండిపడ్డ ఎంపి చామల కిరణ్

హైదరాబాద్,ఏప్రిల్14( వెలుతురు):



కకంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని మోదీ వాస్తవాలకు దూరంగా మాట్లాడారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఇక్కడి బిజెపి నేతలు ఇచ్చిన తపపుడు సమాచారంతో మాట్లాడడం సరికాదన్నారు. నిజాలు తెలుసుకుని ఉంటే ఇలా మాట్లాడేవారు కాదన్నారు. హైదరాబా ద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కంచ గచ్చిబౌలి భూముల అంశంలో అందరూ అవాస్తవాలు మాట్లాడుతున్నారని అన్నారు. ఫేక్ వీడియోలు సృష్టించిన వారిపై ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ వేయగానే.. అందరూ వాటిని డిలీట్ చేశారని తెలిపారు. హరియాణా ప్రజలను ప్రధాని మోదీ తప్పుదోవ పట్టిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని దూషించాలని మోదీ ఈ విధంగా మాట్లాడుతున్నారు. తెలిసీ తెలియని సమాచారంతో ఆయన మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలు మీ కార్యాలయం ద్వారా తెలుసుకొని మాట్లాడండి. సన్న బియ్యం, భూభారతి లాంటి మంచి కార్యక్రమాలను అమలు చేస్తున్నాం. బీసీ ప్రధాని అంటారు కదా.. మరి బీసీ కులగణన మీద మోదీ ఎందుకు మాట్లాడటం లేదని ఎంపి చామల ప్రశ్నించారు.

# భూభారతి చట్టంతో నా జన్మధన్యం

- భూభారతి చట్టం ఆవిష్కరణ సభలో మంత్రి పొంగులేటి ప్రసంగం



హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ :

తెలంగాణ రాష్ట్ర ప్రజల భూములకు పూర్తి భద్రత, భరోసా కల్పించే భూభారతి చట్టాన్ని ప్రజలకు అందించడంతో తన జన్మధన్యమైందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ప్రభుత్వ దొరల హయాంలో నాలుగు గోడల మధ్య నలుగురు కలసి రూపొందించిన 2020 రెవెన్యూ చట్టం- ధరణితో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని, రెవెన్యూ వ్యవస్థ కూడా తెల్లవారు ఝామున దొరగారి మదిలో మెదిలిన ఆలోచనలకు అనుగుణంగా పరిగెత్తలేకపోయారు. అందరి గుండెల్లో రైళ్లు పరిగెత్తించే ఈ చట్టాన్ని స్వార్ధ ప్రయోజనాలకోసం ఉపయోగించుకోవడానికి గ్రామపరిపాలనాధికారుల వ్యవస్థను కూడా నాడు రద్దు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇతర సహచర మంత్రులు ఎంతో కృషి చేసి రూపొందించిన ఈ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెడితే బి ఆర్ ఎస్ సభ్యులు ఏ విధంగా అపహాస్యం చేశారో, అడ్డుకోవడానికి ప్రయత్నించారో గమనించాలి. అయినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నేటితో నిలబెట్టుకున్నాం 2020 రెవెన్యూ చట్టం మూడేళ్లలో మురిగిపోగా, నేటి 2025 భూభారతి చట్టం వందేళ్లు వర్ధిల్లుతుంది. ఈ చట్టాన్ని సమర్ధవంతంగా ప్రజలకు అందించేందుకు గాను 4 జిల్లాల్లోని 4 మండలాలను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశాం. ఖమ్మం, మెహబూబ్‌నగర్, ములుగు, కామారెడ్డి జిల్లాలను ఎంపికచేశాం. అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు స్వీకరించి 15 రోజుల్లో పరిష్కరిస్తారు. ఈనెల 17 నుంచి కలెక్టర్లు రాష్ట్రంలో అన్ని మండలాల్లో ఈ చట్టంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తారు. రాష్ట్రంలో అన్నివర్గాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకొని , భేషిజాలకు పోకుండా అవసరమైన మార్పులు చేసి జూన్ 2 తేదీనాటికి సమగ్ర చట్టాన్ని ఉపయోగంలోకి తీసుకువస్తాం మే మొదటివారంలో రాష్ట్రంలో మిగిలిన 29 జిల్లాలలో ఒక్కో మండలాన్ని ప్రయోగాత్మకంగా ఎంపిక చేసి సమస్యలను స్వీకరించి భూభారతి చట్టాన్నిపటిష్టపరుస్తాం. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను సవరిస్తాం. దీనికోసం ఎమ్మార్వో స్థాయిలో అధికారుల బృందం పనిచేస్తుంది చట్టాన్ని ప్రజల కోసం ఇందిరమ్మ ప్రభుత్వం రూపొందించినా దీనిని సమగ్రంగా ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారులదే. పేద , దళిత, గిరిజనుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి అడ్డంకులు లేకుండా భూభారతిని అమలు చేయాలని అధికారులను కోరుతున్నాను.

# సన్నబియ్యంతో ఊరంతా పండగ

- వచ్చిన బియ్యంతో వండి వార్చిన ఇల్లాలు
- అందరికీ కడుపారా భోజనం పెట్టిన లక్ష్మి
- సిద్దిపేట జిల్లా ఘటనపై సిఎం రేవంత్ ఆనందం
- ఇల్లాలు లక్ష్మిని అభినందిస్తూ ట్వీట్

హైదరాబాద్,ఏప్రిల్14( వెలుతురు):

ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడంతో సంతోషంలో ఓ ఇల్లాలు తన చుట్టుపక్కల వారికి బంతి భోజనం పెట్టి ఆనందాన్ని ప్రకటించింది. ఇది కాస్తా సిఎం రేవంత్ దృష్టిలో పడడంతో ఆయన ఆ ఇల్లాలును అబినందించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది కాంగ్రెస్ సర్కార్. రేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కూడా కాంగ్రెస్ హామీ అమల్లోకి వచ్చింది. ఇచ్చిన హామీ మేరకు ఉగాది కానుకగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదలుపెట్టారు. ఇప్పటి వరకు రేషన్ కార్డుదారులకు వస్తున్న దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యాన్ని పేదలకు పంపిణీ చేస్తోంది. ప్రతీ రేషన్‌కార్డుదారునికి ఆరు కిలోల చెప్పున్న సన్న బియ్యాన్ని ఇస్తున్నారు. రేషన్ షాపుల్లో సన్నబియ్యం రావడంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల భద్రాచలంలో సిఎం ఒ పేద ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనం రుచి చూశారు. తాజాగా సిద్ధిపేట జిల్లాకు చెందిన ఓ మహిళకు కూడా రేషన్‌కార్డు ద్వారా సన్న బియ్యం వచ్చింది. దీంతో ఎంతో ఆనందం వ్యక్తం చేసిన ఆ మహిళ.. తన ఆనందాన్ని నలుగురితో పంచుకోవాలని అనుకుంది. అనుకున్నదే తడవుగా తన చుట్టుపక్కల వారికి బంతిభోజనం పెట్టింది. సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళకు రేషన్‌కార్డు ద్వారా 24 కిలోల సన్నబియ్యం వచ్చింది. ఇన్ని రోజులుగా దొడ్డు బియ్యం వస్తుండగా.. ఇప్పుడు సన్న బియ్యం రావడం పట్ల ఆనందం వ్యక్తం చేసింది. అంతటితో ఆగకుండా తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఊరందిరినీ పిలిచి సహపంక్తి భోజనం పెట్టింది. దీంతో ఆ ఊరి ప్రజలు కూడా సన్న బియ్యంతో వండిన భోజనాన్ని కడుపారా తిన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు చేరింది. దీంతో లక్ష్మిని సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ తెలియజేశారు. 'సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట గ్రామానికి చెందిన కూతురి లక్ష్మికి నా ప్రత్యేక అభినందనలు. తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఆమె ఊరందరికి సహపంక్తి భోజనం పెట్టి, ఈ పథకం పేదల జీవితాల్లో ఎంతటి ఆనందాన్ని నింపిందో చెప్పే ప్రయత్నం చేసింది. సన్నబియ్యం లబ్ధిదారులే మా ప్రభుత్వ బ్రాండ్ అంబాసిడర్లు' అంటూ సీఎం రేవంత్ ట్వీట్ చేశారు. అంతేకాకుండా లక్ష్మి చేసిన పనికి నెటిజన్లు కూడా ఆమెను అభినందిస్తున్నారు.

# కంచెగచ్చిబౌలి భూముల వివాదం

- సుప్రీంలో ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు

న్యూఢిల్లీ,ఏప్రిల్14( వెలుతురు):

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలి భూములు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతున్న వేళ ఈ భూములపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సోమవారం అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రధాని మోడీ కూడా తాజాగా విమర్శలుచేశారు. ఈ భూములపై ఏప్రిల్ 16వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. కంచ గచ్చిబౌలి భూములు ప్రభుత్వ భూములేనని ఆ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం క్లియర్ కట్‌గా స్పష్టం చేసింది. ఈ భూముల్లోనే సెంట్రల్ యూనివర్శిటీ-, మరికొన్ని ఇనిస్టిట్యూట్‌లు, బస్ స్టాండులు తదితర సౌకర్యాలు ఎన్నో వచ్చాయని సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం సోదాహరణగా వివరించింది. సుమారు 20 ఏళ్లకుపైగా 400 ఎకరాల స్థలం న్యాయ వివాదంలో ఉన్నందున అక్కడ చెట్లు- మొలిచి.. అటవీ ప్రాంతంగా మారిందని ఈ అఫిడవిట్‌లో తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం వివాదాస్పదం కావడంతో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమార్ గత రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉండి. సీనియర్ న్యాయవాదలతో చర్చించి.. ఈ అఫిడవిట్‌ను సిద్ధం చేశారు. సోమవారం దీనిని సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత జరిగింది. మరోవైపు ఉచిత పథకాల కారణంగా ప్రభుత్వ ఖజానాలో నిధులు నిండుకొన్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని కంచ గచ్చిబౌలిలోని దాదాపు 400 ఎకరాలు వేలం పాట నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ స్థలంలో జేసీబీల సాయంతో చెట్లను సైతం నరికి వేయించింది. ఈ విషయం తెలిసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు ఆందోళనలు, ధర్నాలకు దిగారు. వీరి ఆందోళన తీవ్ర తరం చేయడంతో.. ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ సైతం వారికి మద్దతు ప్రకటించాయి. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులతో పాటు- ప్రతిపక్షాలు ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు స్పందించింది. కంచ గచ్చిబౌలిలో చెట్లు- నరకవద్దంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే ఈ వ్యవహారంలో అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇంకోవైపు ఈ భూములపై రేవంత్ రెడ్డి సర్కార్ ఓ లేఖ విడుదల చేసింది. 2003లో ఈ భూములను నాటి ఉమ్మడి ఆంధప్రదేశ్‌లోని ప్రభుత్వం ఐఎంజీ సంస్థకు విక్రయించిందని తెలిపింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని రద్దు చేసిందని స్పష్టం చేసింది. అంతేకాకుండా.. ఈ భూములు ప్రభుత్వానికి కేటాయించడంతో.. అందుకు ప్రతిగా ప్రభుత్వం మరో చోట వందలాది ఎకరాలను సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిందని ఆ లేఖలో ప్రభుత్వం సోదాహరణగా వివరించిన సంగతి తెలిసిందే.

# విజయవంతంగా " ప్రజా వాణి " : సీఎం రేవంత్ రెడ్డి

- ఇప్పటికే 117 సార్ల ప్రజా వాణి కార్యక్రమం -54,619 ప్రజల నుంచి అర్జీలు
- 37,384 అర్జీల పరిష్కారం,68.4 శాతం ఫలితం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 14:



ప్రజల అర్జీలను పరిష్కరించడంలో విజయవంతంగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో మరింత పారదర్శకమైన విధానాలను అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజాభవన్‌లో కొనసాగుతున్న ప్రజావాణి డ్యాష్ బోర్డుతో అనుసంధానం చేయాలని చెప్పారు. మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో వారంలో రెండు రోజులు కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమంపై డా.బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ప్రజలు ఇప్పటివరకు సమర్పించిన అర్జీలు, వాటిల్లో పరిష్కారమైనవి, పరిష్కారానికి అధికారులు అనుసరిస్తున్న విధానాలను ముఖ్యమంత్రి సమీక్షించారు. 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు 117 సార్లు ప్రజావాణి నిర్వహించగా, అందులో 54,619 అర్జీలను ప్రజలు నమోదు చేసుకున్నారు. వీటిలో 68.4 శాతం (37,384) అర్జీలు పరిష్కారమయ్యాయని అధికారులు ముఖ్యమంత్రి కి వివరించారు. అర్జీల వివరాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పారదర్శకంగా అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, వాటి అమలు పురోగతి పారదర్శకంగా అందరూ తెలుసుకునేందుకు వీలుగా ఉండేలా ఈ పోర్టల్ రూపొందించాలని సూచించారు. వివిధ విభాగాలకు ప్రజావాణిలో ప్రత్యేక డెస్కులు ఏర్పాటు చేశామని, గల్ఫ్ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. అర్జీదారులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అత్యవసరమైన అర్జీలుంటే అక్కడికక్కడే పరిష్కరిస్తామని, అంబులెన్స్ సదుపాయం కూడా ప్రజావాణి జరిగే రోజుల్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ప్రజావాణి డ్యాష్ బోర్డు యాక్సెస్‌ను తనకు అందించాలని, తనకు లైవ్ యాక్సెస్ ఉండేలా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తద్వారా తాను ఎక్కడ ఉన్నా ప్రజావాణి అర్జీల పరిష్కారం తీరును, ప్రజల నుంచి ఎలాంటి విజ్ఞప్తులు వస్తున్నాయో తెలుసుకునే వీలుంటుందని, అర్జీల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేయటం సులభ మవుతుందని అన్నారు. ప్రజల వ్యక్తిగత భద్రతకు ఇబ్బంది లేకుండా అమల్లో ఉన్న చట్టాల ప్రకారం ఏయే సమాచారాన్ని గోప్యంగా ఉంచాలి, వేటిని ప్రజలకు అందుబాటులో ఉంచాలనేది ముందుగా సమీక్షించు కోవాలన్నారు. అధికారుల స్థాయిలో కమిటీ వేసి అందుకు సంబంధించిన మార్గదర్శకాలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , పొన్నం ప్రభాకర్ , ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి , ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్య తో పాటు వివిధ శాఖల ఉన్నతా ధికారులు పాల్గొన్నారు.

# గిగ్ వర్కర్లకు ప్రభుత్వం భద్రత



- రాష్ట్రంలో 4 లక్షల మంది గిగ్ వర్కర్లలు ఉన్నారు
- గిగ్ వర్కర్ల కు భీమా - జీవిత భద్రత మా లక్ష్యం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 14:

గిగ్ వర్కర్లకు భద్రత కల్పించడానికి ఉద్దేశించిన బిల్లు (ప్లాట్ఫారం బేజ్డ్ గిగ్ వర్కర్స్(సోషల్ సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్ బిల్ ) ముసాయిదాను వెంటనే ప్రజాభిప్రాయానికి అంశాలపై తుది కసరత్తు చేయాలని, అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని ఈనెల 25వ తేదీ నాటికి బిల్లు తుది ముసాయిదాను సిద్ధం చేయాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేసే అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన మే డే రోజున ఈ బిల్లును అమల్లోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గిగ్ వర్కర్లు, ప్లాట్ ఫామ్ వర్కర్ల భద్రతకు చట్టం తెస్తామని ఎన్నికలకు ముందే హామీ ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. దేశంలోనే మొదటి సారిగా గిగ్



అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని తుది ముసాయిదాను రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. గిగ్ వర్కర్లు, యూనియన్ల ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత, బీమా సదుపాయం, ఇతర హక్కులను కల్పించేలా కార్మిక శాఖ రూపొందించిన ముసాయిదా "తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్ ఫామ్ వర్కర్స్ బిల్లు"లో పొందుపరిచిన అంశాలనుఅధికారులు ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు. ముసాయిదాలో ముఖ్యమంత్రి పలు మార్పులు చేర్పులను సూచించారు. కార్మికుల భద్రతకు ప్రాధాన్యతను ఇవ్వటంతో పాటు కంపెనీలు, అగ్రిగేటర్లకు మధ్య సమన్వయం, సుహృద్భావం ఉండేలా కొత్త చట్టం ఉండాలని చెప్పారు. ఈ బిల్లు ముసాయిదాను వెంటనే ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచి, ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫుడ్ డెలివరీ, క్యాబ్స్ డ్రైవర్లు, ప్యాకేజ్ డెలివరీల్లో దాదాపు 4 లక్షల మంది గిగ్ వర్కర్లు పని చేస్తున్నారని, అన్ని వర్గాల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరించాలని సూచించారు. ముసాయిదాలో పొందుపరిచిన వర్కర్లకు ప్రమాద బీమాను అమలు చేశామని చెప్పారు. గిగ్, ప్లాట్ ఫాం వర్కర్లు మరణిస్తే రూ.5 లక్షల ప్రమాద బీమాను అందించేలా 2023 డిసెంబర్ 30న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కొత్తగా అమలు చేసే చట్టం కూడా దేశానికి తెలంగాణ మార్గదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి , రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి గ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


## భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం

రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో అధ్యయనంతో తీసుకొచ్చిన భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు నిర్దేశించారు. ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి మండలంలో సదస్సు నిర్వహించాలని, ప్రతి కలెక్టర్ మండల స్థాయి సదస్సులకు హాజరై అక్కడ రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్ధమయ్యే భాషలో వివరించి పరిష్కారం చూపాలని చెప్పారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో కలెక్టర్లతో నిర్వహించిన సమావేశం లో భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు , వేసవి తాగు నీటి ప్రణాళికలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క , మంత్రివర్గ సహచరులు, ప్రభుత్వ సలహాదారులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లను తాము ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, ఈ రెండింటిని క్షేత్ర స్థాయికి తీసుకెళ్లడంలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ముఖ్యమంత్రి చెప్పారు. భూ భారతి చట్టాన్ని కలెక్టర్లు సమగ్రంగా అధ్యయనం చేయాలని, గతంలో రెవెన్యూ సమస్యల పరిష్కారాన్ని పట్టించుకోకుండా రైతులను న్యాయస్థానాలకు పంపారని, భూభారతి చట్టంలో రెవెన్యూ యంత్రాగమే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని, అప్పీల్ వ్యవస్థ ఉన్న విషయాన్ని రైతులు, ప్రజలకు వెల్లడించాలని తెలిపారు. భూ భారతి పైలెట్ ప్రాజెక్టు సదస్సులను నారాయణపేట జిల్లా మద్దూర్, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాల్లో నిర్వహిస్తారని, ఆయా మండల కేంద్రాల్లో సదస్సులకు కలెక్టర్లు కచ్చితంగా హాజరుకావాలని, ఆయా మండలాల్లో ప్రతి గ్రామంలో రెవెన్యూ సిబ్బందితో సదస్సులు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆయా సదస్సులకు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి , ఇతర మంత్రులు హాజరువుతారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున గ్రామ స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు ఆమోదం పొందిన జాబితాను మండల స్థాయి కమిటీలు పరిశీలించాలని సీఎం సూచించారు. ఆ కమిటీల పరిశీలన అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికి పంపాలని.. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదించాకే ఇండ్ల జాబితా ఖరారవుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ వ్యవహారం సక్రమ పర్యవేక్షణకు ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని ఆదేశించారు. ఈ ప్రత్యేకాధికారి ఇందిరమ్మ కమిటీలు, మండల కమిటీలు, కలెక్టర్లు, ఇన్‌ఛార్జి మంత్రి మధ్య సమన్వయకర్తగా ఉంటారని చెప్పారు. వేసవి కాలంలో ఎక్కడా తాగు నీటి సమస్య తలెత్తకుండా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ముఖ్యమంత్రి సూచించారు. తాగునీటి సరఫరా విషయంలో నీటి పారుదల శాఖ, తాగు నీటి సరఫరా శాఖ, విద్యుత్ శాఖ సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ప్రతి గ్రామంలో తాగునీటి వనరులు,

# గచ్చీబౌలి భూముల్లో చెట్లను నరలేదు

- జంతువులను కూడా చంపలేదు
- తెలంగాణపై ఎందుకిలా మాట్లాడారో ప్రధాని చెప్పాలి
- మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి, శ్రీధర్ బాబు తదితరులు

హైదరాబాద్,ఏప్రిల్14( వెలుతురు):



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తిప్ఇపకొట్టింది. ప్రధాని మోడీ వ్యాఖ్యలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘాటుగా స్పందించారు. తెలంగాణ గురించి ప్రధాని మోడీ ఎందుకు అలా మాట్లాడారో మాకు తెలియదు. కానీ కంచ గచ్చిబౌలి భూముల్లో మేం చెట్లను నరకలేదు.. జంతువులను చంపలేదని స్పష్టం చేశారు. అడవులను పెంచి ప్రకృతిని కాపాడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉందని.. వాస్తవాలను కోర్టుకు తెలియజేస్తామని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిలో అటవీ భూమి లేదని.. ఆ భూముల్లో వివిధ సంస్థలు ఉన్నాయన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కూడా ప్రధాని మోడీ వ్యాఖ్యలపై స్పందించారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని.. కోర్టు పరిధిలో ఉన్న ఇష్యూపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడారని నిలదీశారు. కంచ గచ్చిబౌలిలో అసలు అటవీ భూమి లేదన్నారు. కంచ గచ్చిబౌలి భూములపై బీజేపీ నేతలు తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని.. వాస్తవాలను మేం కోర్టు ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలను బద్నాం చేయకండని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని ఉద్దేశించి ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ మహేష్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. హెచ్‌సియూలో ప్రధాని మోడీ ప్రారంభించిన 5 బిల్డింగులకు అనుమతులు లేవని.. మున్సిపల్, అటవీ, పర్యావరణ పర్మిషన్లు లేకుండానే లేకుండా భవనాలు నిర్మించారని అన్నారు. అలాగే.. మోడీ ఎన్నికల ర్యాలీల కోసం బీజేపీ లక్షల చెట్లను నరికేసిందని ఆరోపించారు. ఐదేండ్లలో 1.09 లక్షల చెట్లు తొలగించామని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వమే చెప్పిందని గుర్తు చేశారు. అంబానీ, అదానీల కోసం బీజేపీ వేల చెట్లను నరికేందన్నారు. చెట్లను నరకడం బీజేపీ సంస్కృతి అని.. చెట్లను నాటడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానమన్నారు. ప్రధాని మోడీ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని.. ఆయన గతం మర్చిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. అంతకుముందు హర్యానాలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. అడవులపై బుల్డోజర్లను నడిపించడంలో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ బిజీగా ఉందంటూ కంచ గచ్చిబౌలి భూములను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాము పర్యావరణాన్ని కాపాడుతుంటే వాళ్లు నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారని ఆరోపించారు. గ్యారంటీ-ల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చాక ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సంపాదకీయం..

# అంబేద్కర్ ఆశయాలకు తూట్లు !

అంబేద్కర్ ఆశయాలను పాటించడం.. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను అమలు చేయడం అన్నది పైకి కనిపిస్తున్న ముసుగు మాత్రమే. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్య కాలంలో మన నాయకులంతా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇప్పుడు రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆయన పేరును జపించడం నిత్యకృత్యం కావడం వెనక ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన అంబేద్కర్ పేరు చెప్పుకుని అణగారిన వర్గాలను బుట్టలో వేసుకోవడం అన్న కళలో మన నాయకులు ఆరితేరారు. ఆయనకు భారీ విగ్రహాలు పెట్టి దండలు వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కామన్న భావన రాకుండా నిత్యం అంబేద్కర్ జపం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా అన్ని రాజకీయ పార్టీలు అణగారిన వర్గాల ఓట్లకోసం అంబేద్కర్ పేరును వాడుకుంటున్నారు. నిజంగానే మనం అంబేద్కర్ మహానుభావుడి ఆశయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామా లేదా అన్నది నేతలతో పాటు దళితులు కూడా ఆలోచన చేయాలి. ఎన్ని దళిత వాడలను పురుద్ధరించారో.. ఎందరికి చదువు, ఉద్యోగాలు కల్పించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంబేద్కర్ ఆశించిన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలు గుర్తించాలి. దళితులంతా ఒక్కటే అన్న పట్టుదలతో సాగితే రాజకీయాల్లో పట్టు సాధించగలమని దళితులు గుర్తించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాజకీయ నాయకులే కులాల కుంపట్లు సృష్టించి దేశంలో అసమనాతలను పెంచి పోషిస్తున్నారు. దీంతో కులవ్యవస్థ మరింత బలంగా వేళ్లూనుకుని సమాజాన్ని అతలాకుతలం చేస్తోంది. దళిత జనోద్ధరణలో అన్ని పార్టీలది ఒకటే విధానంగా ఉంది. నేటికీ దళితుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు లేవు. వారిని ఓటుబ్యాంక్‌గా చూస్తున్నారు తప్ప తమలో ఒకరిగా చూడడం లేదు. దీనికితోడు దళితుల్లో ఉపకులాల ద్వారా వారి ఐక్యతను దెబ్బతీస్తున్నారు. అలాగే మాల, మాదిగ అంటూ దళితులే రోడ్డెక్కేలా చేస్తున్నారు. దీని ఆధారంగా ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఆయా పార్టీల పన్నాగాలను దళితులు గుర్తించడం లేదు. ఏటా అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహాలకు దండలేయడం...కొత్తగా విగ్రహాలు పెట్టడం వరకే ప్రభుత్వాలు బాధ్యత వహిస్తున్నాయి. భారీ విగ్రహాలను పెట్టి దళితజనోద్ధరణ అంటూ కాలం గడిపేస్తున్నారు. నేతలు కూడా అంబేద్కర్ విగ్రహాలను పెట్టాలన్న డిమాండ్ తీసుకుని వచ్చి వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ రకంగా వారిని ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుం టున్నారే తప్ప వారిని తోటి మానవులుగా రాజకీయ నాయకులు భావించడం లేదు. వారికి సమాజంలో గౌరవం దక్కేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. గ్రామాల్లో ప్రజలమధ్య వైషమ్యాలు లేకున్నా నాయకుల ఆలోచనలో అవి ఉన్నాయనడానికి మన నాయకుల తీరే నిదర్శనం. ప్రతి ఎన్నికల్లో అది బాగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ అయితే అంబేద్కర్ పేరు ఉచ్చరించ కుండా ఉండలేకపోతున్నారు. ఆయనకు మేమిచ్చిన గౌరవం మరెవరూ ఇవ్వలేదంటున్నారు. కానీ ఈనాడు నిత్యం అంబేద్కర్ జపం చేస్తున్న వారంతా ఉన్నత కులాలు వారే. వారు ఏనాడు దళితులను ఉన్నతికి తీసకుని వచ్చేందుకు ప్రయత్నించడం లేదు. రాష్ట్రపతిని చేయడం దళిత ఉద్ధరణ అనుకుంటారు. పాలనా పగ్గాలు వారి చేతుల్లో లేకుండా ఉత్సవ విగ్రహాలుగానే వారిని చూస్తున్నారు. దేశంలో పరిస్థితులు చూస్తుంటే అంబేద్కర్, పూలేలు ఎదుర్కొన్న వర్ణవివక్ష, కులవివక్ష జాడ్యాలు ఇంకా సమిసి పోయాయని చెప్పగలమా ? అంటే చెప్పలేం. ఇంతగా విద్య అందుబాటులోకి వచ్చినా ఇంకా వారు అణగారిన వర్గాలు గానే మిగిలిపోతున్నారు. ఒకటి రెండు పదవులు వారి మొహాన పడేసి దళితజన ఉద్ధరణ జరిగిందన్న ప్రచారం చేసుకుంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే అవుతుంది. దళితబందు, పెన్షన్లు వంటివి ఇచ్చి ఆహా.. ఓహో అంటూ కాలం గడుపు తున్నారు. దళిత ఉద్ధరణ గురించి గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ జగ్జీవన్ రామ్‌కు ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చినా అడ్డుకున్న చరిత్రను మరచిపోలేం.. అందుకే దళితనేతను పాలనకు దగ్గరగా చేసిన చరిత్రను చూడడం లేదు. దళితులను సిఎం చేస్తానన్న కెసిఆర్ సైతం వారిని ఓటుబ్యాంక్ కోసం మభ్యపెట్టారు. తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ ఊదరగొట్టి తెలంగాణ సమాజాన్ని మోసం చేసి, పదేళ్ల పాటు ఆయనే సిఎంగా కొనసాగారు. దళితబంధు పేరుతో అక్రమాలకు తెరతీసారు. రాజకీయ నాయకులు ఎలాగూ మంచి చేయరు. కనీసం ప్రజలుగా మనమంతా ఆ మహనీయుడికి నివాళి అర్పించేందుకు ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రయత్నం చేయాలి.అంటరాని కులాలు ఆర్థికంగా బలపడనిదే, రాజకీయాధికారం పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారం దొరకదని అంబేద్కర్ ఆనాడే ప్రకటించారు. వారికి రాజ్యాధికారం వస్తే తప్ప ఈ అంటరానితనం, చిన్నచూపు చూడడం వేరుగా చూడడం వంటి సమస్యలు సమిసిపోతాయని భావించాడు. భారత జాతీయ కాంగ్రెస్ నడిపే జాతీయోద్యమంలో అంటరానితన నిర్మూలన కోసం గాంధీ కృషి చేస్తూ ఉంటే ఆ కృషికి కాంగ్రెస్ సభ్యులనుండి పూర్తిస్థాయిలో మద్దతు లభించనేలేదు. గాంధీజి వర్ణ వ్యవస్థను భారత సమాజం ప్రత్యేక లక్షణమని, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీలేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని సమర్థించాడు. ఆనాడే అంబేద్కర్‌ను ప్రధాని చేయాలన్న ఆలోచనకూడా గాంధీజీకి రాలేదు. ఇప్పటికైనా దళితులు ఐక్యత ప్రదర్శించాలి. అంబేద్కర్ పేరుతో చేసే రాజకీయాలను దునుమాడాలి. ఎన్నికల్లో ఐక్యత చాటాలి. తమను రాజకీయంగా వాడుకుంటున్న నేతల నిజస్వారూపాలను గుర్తించాలి. అప్పుడే అంబేద్కర్ మహాశయుడి ఆశయాలను సాధించగలం. కులరహిత సమాజం సాధించగలం.

# రాజ్యాంగ రచనతో బృత్తర కార్యక్రమం

- అంబేద్కర్ పుస్తకాలు నేటికీ ప్రామాణికం
- ప్రధాని కాకుండా అడ్డుకున్నదెవరు?

**న్యూఢిల్లీ,ఏప్రిల్14( వెలుతురు):**
రాజ్యంగ పరిషత్తు సభ్యుడిగా, మంత్రివర్గ సభ్యుడిగా అంబేద్కర్ చేసిన కృషి అనన్య సామాన్యమైనది. ఆయన రాజ్యంగ భారాన్నంతా ఒక్కడే తన భుజస్కంధాలపై మోసాడు. రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగా అంబేద్కర్ విశేషంగా శ్రమించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం. నాటి కేంద్రమంత్రి టి.టి కృష్ణమాచారి ఒకమారు రాజ్యాంగ పరిషత్తులో మాట్లాడుతూ 'రాజ్యాంగ రచనా సంఘంలో నియమితులైన ఏడుగురిలో ఒకరు రాజీనామా చేశారు. మరొకరు మరణించారు. వేరొకరు అమెరికాలో వుండి పోయారు. ఇంకొకరు రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులయ్యారు. ఉన్న ఒక్కరిద్దరు ఢిల్లీకి దూరంగా ఉన్నారు. అందువల్ల భారత రాజ్యాంగ రచనా భారమంతా డా.అంబేద్కర్ మోయవలసి వచ్చింది. రాజ్యాంగ రచన అత్యంత ప్రామాణికంగా వుంటుందనటంలో ఏలాంటి సందేహం లేదన్నాడు. కేంద్ర మంత్రిమండలిలో న్యాయశాఖ మంత్రిగా వుండి 1951 అక్టోబరులో మంత్రి పదవికి రాజీనామా చేశాడు. ముఖ్యంగా సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుడుతూ అంబేద్కర్ పెక్కు గ్రంథాలు వ్రాశాడు. 'ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ', 'ప్రొవిన్షియల్ డీ సెంట్రలైజేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటీష్ ఇండియా', 'ది బుద్ధా అండ్ కార్ల్ మార్క్స్', 'ది బుద్ధా అండ్ హిజ్ ధర్మ' ప్రధానమైనవి. ప్రసిద్ధ రచయిత బెవెర్లి నికొలస్ డాక్టర్ అంబేద్కర్ భారతదేశపు ఆరుగురు మేధావులలో ఒకరు అని ప్రశంసించాడు. మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాంచిన డాక్టర్ భీమారావ్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6 న కన్ను మూశాడు. భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడిగా పేరొందారు. అంబేద్కర్ స్మృతికి నివాళులర్పిస్తూ, ఆ మహనీయునికి ' భారతరత్న ' అవార్డును భారత ప్రభుత్వం ప్రకటించింది. ఇక లోతుల్లోకి వెళితే.. అంబేద్కర్ ఎదుర్కొన్న వర్ణవివక్ష అంతాఇంతా కాదు. ఆయన జీవితమే అనుభవ పాఠంగా మారింది. స్వాతంత్ర్యానంతరం అంబేద్కర్‌ను ప్రధానిని చేసివుంటే దేశ పరిస్థితి మరోలా ఉండేది. గాంధీ సైతం ఈ విషయంలో



అంబేద్కర్‌ను పక్కన పెట్టారనే చెప్పాలి. నెహ్రూ ప్రభావంతో ఆయన సుభాస్ చంద్రబోస్‌ను, స్వాతంత్ర్యానంతరం అంబేద్కర్‌ను పక్కన పెట్టారు. 1927లో అంబేద్కర్ 'బహిష్కృత భారతి' అనే మరాఠీ పక్ష పత్రిక ప్రారంభించాడు. ఆ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ అంబేద్కర్ ఇలా అన్నాడు. బాలగంగాధర్ తిలక్ గనుక అంటరానివాడుగ పుట్టివుంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు'అని ఉండేవాడు కాదంటాడు. అస్పృశ్యతా నివారణే నా ధ్యేయం, నా జన్మ హక్కు' అని ప్రకటించి ఉండేవాడని వ్రాశాడు. అంటే ఆనాడు అంబేద్కర్ కులతత్వవాదుల బాధను ఎంతగా అనుభవించాడో దీన్ని బట్టి తెలుసుకోవచ్చు. అయితే అంటరాని వారుగా చూడబడుతున్న కులాల వారు తమ ఆత్మగౌరవాన్ని త్యాగం చేస్తూ సమాజ బాగు కోసం తాము చేసే వృత్తులను చేస్తున్నారని అటువంటి వారిని ఇతర వర్ణాల వారందరూ గౌరవించాలని పేర్కొన్నారు. ఇలా కుల, అంటరానితన సమస్యకు గాంధీ సామాజిక, సాంస్కృతిక పరిష్కారం చూపగా అంబేద్కర్ ఈ విషయంలో గాంధీతో విభేదించాడు. ఎందుకంటే దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో ఈనాడు చూస్తున్నాం. దీనిని ఆనాడే అంబేద్కర్ మహాశయుడు ఊహించి ఉంటాడు. అందుకే ఆనాడే గాందీతో అంబేద్కర్ విభేదించాడు. నిజానికి ఆనాడే గాంధీ చిత్తశుద్ధితో ప్రయత్నం చేసివుంటే ఇవాళ సమాజం ఇంకెంతో ముందుకు..అంటే అంబేద్కర్ ఆశించిన విధంగా పోయి వుండేది. గాంధీజీతో అనేక విషయాలలో విభేదించినా తాను మతం మారదలచు కున్నప్పుడు మాత్రం దేశానికి చాలా తక్కువ ప్రమాదకరం అయిన దానినే ఎన్నుకుంటానని ప్రకటించాడు. బౌద్ధం భారతీయ సంస్కృతిలో భాగమని, ఈ దేశ చరిత్ర సంస్కృతులు, తన మార్పిడివల్ల దెబ్బతినకుండా చూచానన్నాడు. హిందువుగా పుట్టిన అంబేద్కర్ హిందువుగా మరణించలేదు. నిరంతర కృషితో సాగిన ఆయన జీవితం ఉద్యమాలకు ఊపిరిపోసింది. నిజానికి ఆయన అనుభవించిన కులవివక్ష కారణంగానే పట్టుదలతో సమాజంలో ముందుకు రాగలిగాడు. ఆయన అనుసరించిన లేదా ప్రవచించిన మార్గం సాకారం కావాలంటే దళితుల కు అధికారం దక్కాలి. వారు ధైర్యంగా పాలకులుగా నిలబడగలగాలి. అగ్రవర్ణాల పెత్తనంలో వారు మగ్గినంత కాలం ఈ దేశంలో కులవ్యవస్థ పోదు. కులరహిత సమాజం కోసం గట్టిగా పోరాడాలి. భారత సమాజంలో ఇంకా కులవ్యవస్థను ప్రోత్సహించే చర్యలకు మంగళం పాడాలి. అప్పుడే ఆర్థిక అసమానతలు లేని భారత్ ఉద్భవిస్తుంది. అదే అంబేద్కర్‌కు మనమిచ్చే నివాళి అవుతుంది.

# దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు

- బ్రిటిష్ సామ్రాజ్యంలోనే అంబేద్కర్ పట్టు
- విభేదించిన గాంధీ మహాశయుడు

**న్యూఢిల్లీ,ఏప్రిల్14( వెలుతురు):**
భారతదేశంలో1919 మాంటేగ్ చేమ్స్ ఫర్డ్ సంస్కరణలు ఎలా పనిచేస్తు న్నాయో అధ్యయనం చేయడానికి, నూతన రాజ్యంగ సంస్కరణల కోసం సూచించేందుకు ఏర్పాటు చేసిన సైమన్ కమిషన్ భారతదేశాన్ని 1928లో పర్యటించింది. ఆ పర్యటన అనంతరం ఆ కమిటీ బ్రిటిష్ ప్రభుత్వానికి అందించిన నివేదికను చర్చించడానికి బ్రిటిష్ ప్రభుత్వం మూడు రౌండ్ టేబుల్ సమావేశాలను ఏర్పరచింది. ఈ సమావేశాలు 1930, 1931, 1932 లలో జరిగాయి. ఈ మూడు సమావేశాలకు అంబేద్కర్ హాజరు కాగా రెండవ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ తరపున గాంధీ హాజరు అయ్యారు. ఈ సమావేశంలోనే గాంధీకి అంబేద్కర్‌కు మధ్య భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి. అంబేద్కర్ దళితులకు ప్రత్యేక నియోజక వర్గాలు ఇవ్వాలని పట్టుబట్టగా, అలా ఇస్తే హిందూ సమాజం విచ్ఛిన్నమవుతుందని అందుకు గాంధి ఒప్పుకోలేదు. ఏకాభిప్రాయం కుదరక పోవడంతో రెండవ రౌండ్ టేబుల్ సమావేశం నుండి గాంధీ బయటకు వచ్చేసారు. 1932 లో రామ్సే మెక్ డోనాల్డ్ 'కమ్యూనల్ అవార్డు'ను ప్రకటించడం జరిగింది. దీని ప్రకారం దళితులకు ప్రత్యేక నియోజక వర్గాలు ప్రతిపాదించారు. ఈ ప్రకటన వెలువడే నాటికి గాంధి శాసనోల్లంఘన ఉద్యమంలో భాగంగా అరెస్ట్ అయి ఎరవాడ జైలులో ఉన్నారు. ఈ ప్రకటన గూర్చి తెలుసుకొని గాంధీ నిరాహారదీక్ష చేపట్టారు. అంబేద్కర్ పై నైతిక ఒత్తిడి పెరిగింది. చివరికి గాంధీకి అంబేద్కర్‌కు మధ్య పూనా ఒప్పందం కుదిరి కమ్యూనల్ అవార్డ్ కన్నా ఎక్కువ స్థానాలు ఉమ్మడి నియోజక వర్గాలలో ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. దీని తర్వాత గాంధి 'హరిజన్ సేవక్ సమాజ్' ఏర్పరచి అస్పృస్యత నివారణకు కృషి చేసాడు. అంబేద్కర్ ను కూడా ఇందులో భాగస్వామిని చేసాడు.. కాని అంటరానితన నిర్మూలనలో గాంధీకున్న చిత్తశుద్ధి మిగిలిన కాంగ్రెస్ నాయకులకు లేదు. దీనితో అంబేద్కర్ గాంధి ఉద్యమం నుండి బయటకు వచ్చి ప్రత్యేకంగా దళిత సమస్య పరిష్కారానికి ఆలిండియా డిప్రేస్డ్ క్లాస్ కాంగ్రెస్, ఆలిండియా షెడ్యూల్ కాస్ట్ ఫెడరేషన్ వంటి అనేక రాజకీయ పార్టీలను ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా దళితులను సమీకరించే ప్రయత్నం చేసారు. ఈ సందర్భంలో క్విట్ ఇండియా ఉద్యమం, ఆ తరువాత దేశ విభజనతో కూడిన స్వాతంత్య్రం రావడం జరిగాయి.

# దళితులంటే అప్పట్లో ఛీత్కారమే

### అంబేడ్కర్‌కూ తప్పని అవమానాలు

**ముంబై,ఏప్రిల్14( వెలుతురు):**
1927లోనే మహాద్‌లో దళిత జాతుల మహాసభ జరిగింది. మహారాష్ట్ర గుజరాత్‌ల నుండి కొన్ని వేలమంది వచ్చారు. మహాద్ చెరువులోని నీటిని త్రాగేందుకు వీలు లేని కాలమది. అంటరానివారికి ఆ చెరువులో ప్రవేశం లేదు. అంబేద్కర్ నాయకత్వంలో వేలాదిమంది చెరువు నీరు స్వీకరించారు. ఈ సంఘటన మహారాష్ట్రంలో సంచలనం కలిగించింది. 1927లో ఛత్రపతి శివాజీ త్రిశతి జయంతి ఉత్సవాలు మహారాష్ట్ర అంతటా గొప్పగా జరిగాయి. కొలాబాలోని ఉత్సవ సంఘాధ్యక్షుడుగా ఉన్న బ్రాహ్మణుడైన పలాయ శాస్త్రి అంబేద్కర్‌ను సాదరంగా ఆహ్వానించాడు. ఆ ఉత్సవాలలో అంబేద్కర్ ప్రసంగిస్తూ పీష్వాల సామ్రాజ్య పతనానికి ముఖ్యకారణం అస్పృశ్యతను పాటించడమే అన్నాడు. ఈ ఒక్క మాట చూస్తే ఆనాడు అస్పృశ్యత ఎంత విశృంఖలంగా ఉందో చెప్పవచ్చు. బాల్యంలో అంబేద్కర్ ఎదుర్కొన్న అంటరానితన సమస్య అంతా ఇంతా కాదు. ఆనాడు మెహర్లను అస్పృశ్యులుగా పరిగణించిన కాలమది. వేసవిసెలవుల్లో మామగారున్న గోరెగావ్‌కు భీమ్‌రావ్, అన్న, మేనల్లుళ్ళతో పాటు వెళ్ళాడు. అనుకున్నట్లు, మామ స్టేషన్‌కు రాలేకపోయారు. స్టేషన్ నుండి, గ్రామానికి వెళ్ళటానికి బండిని కుదుర్చుకున్నాడు. కొంత దూరం వెళ్లిన తర్వాత బండివాడికి, వీళ్ళు మెహర్ కులస్థులని తెలిసింది. అందరినీ బండి నుండి దిగమన్నాడు. ఎండాకాలం. పిల్లలు ఆ బండివాణ్ణి బతిమాలుకొన్నారు. రెండింతలు బాడుగ ఇస్తామన్నారు. భీమ్‌రావ్ అన్న బండి తోలేటట్లు, బండివాడు నడచి వచ్చేటట్లు మాట్లాడుకున్నారు. ఆకలి దప్పులతో అలమటిస్తూ అర్ధరాత్రికి గోరేగావ్ చేరారు పిల్లలు. వీధికుళాయి నీరు తాగుతూ వున్న భీమ్‌రావ్‌ను కొట్టి మంచినీరు త్రాగకుండా గెంటివేశారు. కులంపేర భీమ్‌రావ్‌ను అవమానాలకు గురిచేశారు. 16వ ఏటనే పెద్దలు అంబేద్కర్‌కు పెళ్ళి చేశారు. అంబేద్కర్ తన 56 ఏట సారస్వత బ్రాహ్మణ కుటుంబా నికి చెందిన కుమారి శారదా కబీర్ ను పెళ్ళి చేసుకున్నాడు. మొదటి భార్య 1935లో మరణించింది. 1956 అక్టోబరు 14న నాగ్‌పూర్‌లో అంబేద్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించాడు. రామ్‌జీ సతారా వదలి పిల్లల చదువు కోసం బొంబాయి చేరాడు. భీమ్‌రావ్ ఎల్ఫిన్‌స్టన్ హైస్కూల్‌లో చేరి మెట్రిక్యులేషన్ పాసయ్యాడు. సంస్కృతం చదువుకోవాలని ఆశించాడు. కులం అడ్డు వచ్చింది. ఇష్టంలేకున్నా పర్షియన్ భాష చదివాడు. బరోడా మహారాజు శాయాజీరావ్ గైక్వాడ్ ఇచ్చిన 25 రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో బి.ఏ. పరీక్షల్లో నెగ్గాడు. పట్టభద్రుడైన వెంటనే బరోడా సంస్థానంలో ఉద్యోగం లభించింది. కాని పై చదువులు చదవాలన్న పట్టుదలవల్ల ఉద్యోగంలో చేరలేదు. మహారాజుకు తన కోరికను తెలిపాడు. విదేశంలో చదువు పూర్తిచేసిన తరువాత బరోడా సంస్థానంలో పదేళ్లు పనిచేసే షరతుపై 1913లో రాజాగారి ఆర్థిక సహాయం అందుకొని కొలంబియా విశ్వవిద్యాలయం చేరాడు. 1915లో ఎం.ఏ. 1916లో పి.హెచ్.డి. డిగ్రీలను సంపాదించాడు. ఆనాటి సిద్ధాంత వ్యాసమే పదేళ్ల తర్వాత 'ది ఎవల్యూషన్ ఆఫ్ ప్రొవిన్షియల్ ఫైనాన్సస్ ఇన్ ఇండియా' అను పేరుతో ప్రచురించబడింది. 1917 లో డాక్టర్ అంబేద్కర్‌గా స్వదేశం వచ్చాడు. అప్పటికాతని వయస్సు 27 ఏళ్లు. అస్పృశ్యుడొకడు అంతగొప్ప పేరు సంపాదించుకోవటం ఆనాటి అగ్రవర్ణాలవారికి ఆశ్చర్యం కల్గించింది. ఒప్పందం మేరకు మహారాజాగారి మిలిటరీ కార్యదర్శి అయ్యాడు. కాని ఆఫీసులో నౌకర్లు కాగితాలు ఆయన బల్లపై ఎత్తివేసేవారు! కొల్హాపూర్ మహారాజు సాహూ మహరాజ్ అస్పృశ్యతా నివారణకెంతో కృషి చేస్తుండేవాడు. మహారాజా సహాయంతో అంబేద్కర్ 'మూక నాయక్' అనే పక్షపత్రిక సంపాదకత్వం వహించాడు. సాహు మహారాజు ఆర్థిక సహాయంచేసి అంబేద్కర్ ని పై చదువులకి విదేశాలకు పంపించిండు. 32 సంవత్సరాల వయసులో డా.అంబేద్కర్, బార్-ఎట్-లా, కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి. లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి పట్టాలను పొందాడు. కాని ఆఫీసు జవానులు కూడా ఈయనను అస్పృశ్యుడుగా చూచారు. ఆ తరవాత జరిగిన పరిణమాలు అంబేద్కర్‌ను గొప్ప నేతగా అంతా గౌరవించారు.

## రామానుజుల దళిత జనోద్ధరణ

### ఆళ్వారుల్లో వారికే పెద్దపీట

**హైదరాబాద్,ఏప్రిల్14 ( వెలుతురు):**
ఇటీవల హైదరాబాద్ ముచ్చింతల్‌లో సమతామూర్తి రామానుజల విగ్రహావిష్కరణతో ఆయన గొప్పతనమేంటో ప్రపంచానికి తెలిసే అవకాశం వచ్చింది. నిజానికి తమిళనాట అప్పట్లో కులాచారాలు బలంగా ఉండేవి. ఆ కాలంలోనే దళితజనోద్ధరణకు రామానుజులు విశేషంగా కృషి చేశారు. చాపకూడు సహా దళితులను ఆళ్వారులుగా స్వీకరించి వారికి మంత్రోపదేశం ఇచ్చారు. అలా చేరిన వారిలో అగ్రగణ్యులు దళితులే. ఇలా రామానుజా చార్యుల వారు ఆనాడే సంఘసంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఎప్పుడూ విభిన్నంగా ఆలోచించే ఆయన ఓ రకంగా సంస్కరణ వాది. ఆనాడే అస్పృశ్యతను వ్యతిరేకించారు. ఆయన నిర్మించిన ఆచార్య పరంపరలో దళితులుకూడా ఉన్నారు. చాపకూడు అంటే సహపంక్తి భోజనాన్ని ఆనాడే ఏర్పాటు చేసి ఆచరించి చూపారు. నేర్చుకోవాలన్న తపన ఉన్నవారు ఎవరైనా కులాలకు అతీతంగా ఆహ్వానించారు. అలా వచ్చిన వారు ఎందరో ఆయన శిష్యగణంగా ఉండిపోయారు. ఆకాలంలో ఆడవారికి, బ్రాహ్మణేతరులకి ఉపదేశం అనేదే లేదు. విలువైన మంత్రాలను ఇతరకుల ఉపదేశించకుండా ఉంటే, విలువైనవి మన వద్ద ఉండి కూడా నష్టం ఎందుకు పొందాలి అని రామానుజాచార్యుల వారు ఆనాడే ఆలోచన చేశారు. రుచి ఉన్న వారికి, మేము కూడా బాగుపడతాం, నాకూ తెల్సుకోవాలని ఉంది అనే వారందరికీ అందించాలి అని ఆచార్య పరంపర ఏర్పాటు చేసారు. అలా ఆయన సంస్కరణలకు శ్రీకరాం చుట్టారు. తనవరకు తీసుకుంటే సుమారు 40 సంవత్సరాలు దాటి, సన్యాసాశ్రమాన్ని స్వీకరించిన జ్ఞాని అయి ఉన్నప్పటికీ చరమ శ్లోకలో ఉన్న గంభీరమైన తాత్పర్యాన్ని తెలుసుకోవడానికి 300 మైళ్ల దూరంలో ఉన్న ఆచార్యుడి వద్దకి నడిచి 18 సార్లు వెళ్తే కానీ అవకాశం లభించలేదు. నాలాంటికే అంత కష్టంగా లభిస్తే సామాన్యులకు మంత్ర ఉపదేశం జరిగే ప్రశ్నే రాదు. అందుకే రామానుజాచార్యుల వారు ఇంత కష్టంగా ఉన్నా మనకే లభించకపోతే మనకు జరిగే నష్టం ఏంతో కదా అని ఆలోచన చేశారు. అట్లా అష్టాక్షరీ, ద్వయ మంత్రం, చరమ శ్లోకాన్ని ఒకేసారి ఉపదేశంగా అందేట్లు చేసారు. రామానుజులకు ముందు ఈ మూడు మంత్రాలు ఒకే సారి ఉపదేశం చేసేవారే కాదు. మంత్రం, మంత్రార్థం కూడా ఒకేసారి లభించేది కాదు. మరిలా అందరికీ చెబితే దాని విలువ పోదా అంటే, మనిషికి ఒకసారి అంటూ సంస్కారం ఏర్పడితే, లోన నిలిచి పోతుంది, క్రమేపి మనపై ప్రభావం చూపుతుంది. మానవ దేహం అనేది సులభంగా లభించలేదు. ఎన్నో జన్మల క్లేషాల తర్వాత వచ్చింది. ఈ మానవ శరీరం అనేది మెరుపు తీగ పాటి అంత కూడా లేదు అని చెబుతారు అళ్వార్లు. అందుకే సంస్కారం అంటూ ఎర్పడితే మానవ జన్మ కంటే క్రిందకి దిగజార కుండా ఉంటుంది. క్రమేపి బాగుపడే అవకాశం ఉందన్నది రామానుజాచార్యులవారు. ఆశించారు. అది మన పరంపర. రామానుజాచార్యుల నిర్హేతుక కృప వల్ల మనం ఈనాడు ఆ పరంపరని అనుభవిస్తున్నాం.

## సామాజిక సమరసత ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి




**శంకర్ పల్లి వెలుతురు ఏప్రిల్ 14**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను స్థానిక శంకర్పల్లిలోని శిశు మందిర్ విద్యాలయంలో సామాజిక సమరసత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ప్రధాన వక్త దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలోని ఆర్థిక అసమానతలు తగ్గి, ప్రజలందరికీ సామాజిక న్యాయం జరగాలని, భారతదేశం అన్ని రంగాలలో పురోగతిని సాధించాలని అంబేద్కర్ అన్నారు. తాను ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ భారతదేశం గొప్పదని ప్రతి పౌరుడు, జాతీయ సమైక్యతను, సార్వభౌమత్వాన్ని, పెంచే విధంగా కృషి చేయాలని చెప్పారు. చిన్నప్పటినుంచి పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకుని, అపారమైన జ్ఞాన సముపార్జన చేసి ప్రపంచ మేధావిగా కీర్తించబడ్డాడు. ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశిక సూత్రాలు, న్యాయ సూత్రాలు అన్నింటిని రాజ్యాంగంలో పొందుపరచి భారతదేశం సుపరిపాలన సాగించే దిశగా బాటలు వేసిన మహనీయుడు అంబేద్కర్. అత్యంత అభిలషనీయమైన లక్షణాలతో రాజ్యాంగ పీఠికను పొందుపరిచారు. రాజ్యాంగం మూల ప్రతిలో రామాయణం, మహాభారతం, హరప్పా నాగరికత, సంబంధించిన చిత్రాలను పొందుపరిచారు. సామాజికవేత్త గాయత్రి మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా క్రమశిక్షణ నైతిక విలువలు నేర్చుకొని అంబేద్కర్ చూపిన దారిలో నడిచి దేశ ప్రగతిలో పాలుపంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కాశీనాథ్, నరసింహారెడ్డి, శ్రీపాల్ రెడ్డి, ఈశ్వరయ్య, కృష్ణయ్య, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, నందు , లక్ష్మారెడ్డి, జంగయ్య, రాజేందర్, అచ్చిరెడ్డి, రమేష్, దశరథ రెడ్డి, రాజేందర్, యాదయ్య, కవ్వగూడెం శీను మరియు విద్యార్థులు పాల్గన్నారు.

## కూతురు పెళ్లికి కేసీఆర్ ను ఆహ్వానించిన ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 14:**
ఈ నెల 20వ తేదీన తన కూతురు వివాహానికి రావాల్సిందిగా మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి ,బీఆర్ ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ( %ఖజ=%) ను ఎర్రవెల్లి లోని ఆయన వ్యవసాయ క్షేత్రం లో కలిసి ఆహ్వాన పత్రిక నీ అందజేసిన ఉప్పల్ బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి–కేసీఆర్ ల మధ్య పలు అంశాలు ప్రస్తావించారని అలాగే ఈ నెల 27 న జరిగే పార్టీ బహిరంగ సభకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అలాగే భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలను సమన్వయం చేస్తూ సభకు తరలించాలని కేసీఆర్ సూచించినట్లుగా ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

## ఎల్ బి నగర్ లో ఘనంగా జరిగిన అంబేద్కర్ జయంతి

### కార్య క్రమంలో పాల్గొన్న మాజీ కేంద్ర మంత్రి సర్వే, పీసీసీ నేత మధు యాష్కీ తదితరులు




**వెలుతురు, ఎల్ బి నగర్,ఏప్రిల్ 14:**
సోమ వారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా. బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎల్ బి నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ , టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ , పిసిసి మాజీ కార్యదర్శి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ , రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి ,సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొని డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగానివాళులుఅర్పించారు.అర్పించిన వారిలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, గజ్జి భాస్కర్ యాదవ్, లింగోజిగూడ కార్పొరేటర్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్, మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్, మల్లారపు షాలిని, మైనారిటీ నాయకులు జానిమియా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నేలపాటి రామారావు, బుడ్డ సత్యనారాయణ, పన్యాల జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్, డివిజన్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి, చెన్నగోని రవీందర్ గౌడ్, కుట్ల నరసింహ యాదవ్, దెంది శశిధర్ రెడ్డి, నల్లా రఘుమా రెడ్డి, బబ్బురి ఆనంద్ గౌడ్, కోటగిరి శ్రీనివాస్ గౌడ్, కొండోజు శ్రీనివాస చారి, కందికంటి ప్రేమ్ నాథ్ గౌడ్, కందికంటి శ్రీధర్ గౌడ్, మెరుగు రమేష్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జువ్వగాని రాజు గౌడ్, బొంగు వెంకటేష్ గౌడ్, చెరుకు భవాని గౌడ్, చెరుకు చిరంజీవి గౌడ్, దేరంగుల కృష్ణ, ఇరిగే రమేష్, శ్రవణ్ గుప్తా, రమాకాంత్, శివరాం గుప్తా, శ్వేతా రెడ్డి, జహంగీర్ బాబు గౌడ్, ప్రవీణ్ రెడ్డి, పవన్, శశిధర్ రెడ్డి, గణపతి నాయక్, పవన్, అఖిల్, సాయి తదితరులున్నారు.

# రావి నారాయణరెడ్డి కాలనీలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**వెలుతురు ,అబ్దుల్లా పూర్ మెట్, ఏప్రిల్ 14:**
రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్టుమండలం, రావినారాయణరెడ్డి కాలనీ ఫేస్–3 భూ పోరాట కేంద్రంలో సోమ వారం నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గుడిసెలలో నిర్మించుకున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళు లను సిపిఐ పార్టీ నాయకులు అర్పించారు, ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి లు మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 న అప్పటి సెంట్రల్ ప్రావిన్సెస్‌లో సైనిక స్థావరమైన 'మౌ' అన్న గ్రామంలో (ఇప్పటి మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ) రాంజీ మలోజీ సాక్వాల్, భీమాబాయ్ దంపతులకు చివరి సంతానంగా (14వ) జన్మించాడు.ఇతని అసలు పేరు భీమారావు రంజీ అంబావడేకర్. అతని కుటుంబం ఆధునిక మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలో అంటవాడ గ్రామంలో నివసించినందున వారు మరాఠీ నేపథ్యంగా వీరి వంశీకులు మహార్ కులానికి చెందినవారు. ఇతని తండ్రి బ్రిటీష్ ఇండియన్ ఆర్మీలో సుబేదారుగా పనిచేసాడని వారు తెలిపారు,ఆరేళ్ళ వయసులోనే అశ్రద్ధ, అవగాహన లేకపోవడం, ఆర్థిక కష్టాల కారణంగా తల్లి చనిపోయింది. మొత్తం 13 మంది తోబుట్టువులలో తొమ్మిది మంది అకాల మృత్యువాత పడగా ఇద్దరు అక్కలు – మంజుల, తులసి, ఇద్దరు అన్నలు– బలరాం, ఆనందరావు మిగిలారు.రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా అంబేద్కర్ విశేష శ్రమ వహించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం అని తెలిపారు టి.టి కృష్ణమాచారి (కేంద్రమంత్రి) ఒకమారు రాజ్యాంగ పరిషత్తులో మాట్లాడుతూ "రాజ్యాంగ రచనా సంఘంలో నియమితులైన ఏడుగురిలో ఒకరు రాజీనామా



చేశారు. మరొకరు మరణించారు. వేరొకరు అమెరికాలో ఉండిపోయారు. ఇంకొకరు రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులయ్యారు. ఉన్న ఒక్కరిద్దరు ఢిల్లీకి దూరంగా ఉన్నారు. అందువల్ల భారత రాజ్యాంగ రచనా భారమంతా డా.అంబేద్కర్ మోయవలసి వచ్చింది. రాజ్యాంగ రచన అత్యంత ప్రామాణికంగా ఉంటుందనటంలో ఏలాంటి సందేహం లేదు". వారు అన్నారు. కేంద్ర మంత్రి మండలిలో న్యాయశాఖ మంత్రిగా వుండి 1951 అక్టోబరులో మంత్రి పదవికి రాజీనామా చేశాడు. అంటే ఆనాడు అంబేద్కర్ కులతత్వ వాదులు పెట్టిన బాధలను ఎంతగా అనుభవించాడో తెలుస్తుంది. 1927లో ఛత్రపతి శివాజీ త్రిశతి జయంతి ఉత్సవాలు మహారాష్ట్ర అంతటా గొప్పగా జరిగాయి. అంబేద్కర్‌ను సాదరంగా ఆహ్వానించాడు కొలాబాలోని ఉత్సవ సంఘాధ్యక్షుడైన బ్రాహ్మణుడైన బాలాయ శాస్త్రి. ఆ ఉత్సవాలలో ప్రసంగిస్తూ అంబేద్కర్ పీష్వాల సామ్రాజ్య పతనానికి ముఖ్యకారణం అస్పృశ్యతను పాటించడమే న న్నారు ,ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా, ఉపాధ్యక్షులు అజ్మీరా హరి సింగ్ నాయక్.సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు కేతరాజు నరసింహ. రంగారెడ్డి జిల్లా సమితి సభ్యులు వట్టి నవనీత,బి ఓ సి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్. మహిళా సమైక్య రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కాటి అరుణ.కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు పొన్నాల యాదగిరి, ధూపం నిరంజన్, ఆవుల యాదగిరి,ఏఐఎస్ ఎఫ్ నాయకులు వినోద్ నాయక్.ఏఐఎఫ్ నాయకులు మధు, మంగళపల్లి రవి, వీరేష్, రమేష్ నాయక్, బిచ్చు నాయక్, మంగలి మహేందర్, ఆనంద్, లాలప్ప, సైదుల్, పాండు, మహిళా సమైక్య నాయకురాలు దేవమ్మ, సుజాత, అనసూయ, ప్రియా, అన్నపూర్ణ, నీలా, తదితరులు పాల్గొన్నారు,

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### అంబేద్కర్ యువసేన అద్యక్షుడు నవీన్ కుమార్



**శంకర్ పల్లి వెలుతురు ఏప్రిల్ 14**
బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరి హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచిపోయారని శంకర్ పల్లి మండలం ఖాజాగూడ గ్రామ అంబేద్కర్ యువసేన అద్యక్షుడు నవీన్ కుమార్ అన్నారు. సోమవారం అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త గా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన సేవలు రాజ్యాంగబద్ధంగా దేశ ప్రజలు సుఖ సంతోషాలతో నిలవడానికి కారణంగా నిలిచాయన్నారు. కడు పేదరికంలో జన్మించి కొలంబియా, లండన్ వంటి దేశాలలో ఉన్న విశ్వవిద్యాలయాలలో విద్యను అభ్యసించి భారత దేశపు తొలి న్యాయ మంత్రిగా ఆయన మరువలేని సేవలను అందించారన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన చిన్ననాటి నుంచి పోరాట బాటను పట్టారన్నారు. సమ సమాజ స్థాపనకు తన రాజ్యాంగం మాత్రమే దిక్సూచిగా నిలవగలదని నమ్మిన ఆయన దేశ గమనానికి మంచి బాటలు వేశారన్నారన్నారు. రాజ్యాంగ రూపకర్తగా అంబేద్కర్ దేశ ప్రజలలో చెరగని ముద్రను వేసుకున్నారన్నారు. అటువంటి మహానుభావుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

## హయత్ నగర్ మదర్ డెయిరీ వద్ద ఘనంగా అంబేద్కర్ జయంతి



**వెలుతురు , హయత్ నగర్,ఏప్రిల్ 14:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా హయత్ నగర్ మదర్ డైరీ ముందు ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు, ఈ కార్యక్రమంను ఎస్టి, ఎస్సీ, యూనియన్ అసోసియేషన్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమం లో ఎస్టి ఎస్సి యూనియన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వెంకటయ్య,ఎస్సీ ఎస్టీ యూనియన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అజ్మీరా హౌసింగ్ నాయక్. దివాకర్,అధ్యక్షులు సైదులు. మదర్ డైరీ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు ,

# అంబేద్కర్ గొప్ప మేధావి మహోన్నత వ్యక్తి

### బీజేపీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లీ ప్రతాప్

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఏప్రిల్ 14:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన పునస్కరించుకొని ఉప్పరిగూడ లోని సోమవారం రోజున అంబేద్కర్ గారి జన్మదిన ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బీజేపీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బొసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ అంబేద్కర్ గారు ఈ దేశానికి చేసిన సేవను కొనియాడారు భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రపంచ దేశాలన్నీ రాజ్యాంగాలను పరిశీలన చేసి భారత రాజ్యాంగాన్ని అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా రచించినటువంటి వ్యక్తి మహోన్నతమైనటువంటి గొప్ప మేధావి సంఘసంస్కర్త న్యాయవాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని కొనియాడారు భారతదేశానికి ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించినటువంటి వ్యక్తి మరియు రెండు సంవత్సరాల 11 నెల 18 రోజుల సమయంలోనే ఇంత పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని భారతదేశానికి ఒక గొప్ప బహుమానంగా



అందించినటువంటి మహనీయుడు ఈరోజు సమాజంలో ఎంతోమంది బడుగు బలహీన వర్గాల విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా రిజర్వేషన్ల ప్రకారం ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారంటే ఉన్నత ఉద్యోగాలు లో ఉన్నత స్థానాలలో ఉన్నారంటే ఈరోజు అంబేద్కర్ గారి రిజర్వేషన్ల వల్లనైనా నీ కొనియాడారుఅంబేద్కర్ గారి యొక్క జీవిత పుస్తకాన్ని చదివి మన జీవితంలో అంబేద్కర్ గారి యొక్క ఆశయాలను ఎంతవరకు మనకు అవసరమో



ఉపయోగించుకొని మిగతా విషయాలను సభ్య సమాజానికి అందించాలని కోరారు అదేవిధంగా ఈరోజు దేశంలో అంబేద్కర్ అంటే ఒక మతాన్ని ఒక కులానికో చెందిన వారు కాకుండా అన్ని వర్గాలకు చెందిన వారిగా ఒక పెద్ద జాతీయ పండుగలాగా దేశం మొత్తం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. రాబోవుకాలంలో అంబేద్కర్ గారి యొక్క ఆశయ సాధనకు అనువంతు కృషి చేయాలని అంబేద్కర్ గారి యొక్క ఆశయాలను భావితరాలకు అందించాలని భావితరాలకు తెలియజేయవలసినటువంటి గురుతరమైనటువంటి బాధ్యత మనందరి పైన ఉందని యువకులకు సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి నేత దండే శ్రీశైలం యదవ్.నరాల మల్లేశ్ బాసుపల్లి వీరేష్ కుమార్ శ్రీరాం యాదవ్ నరాల రవీందర్ గ్రామా పంచాయతీ మాజీ వార్డు సభ్యులు నరుకుడి మహేందర్ కొంగారి నర్సింహా .నల్లోల యాదయ్య.నర్కుడి నర్సింహా .మోహన్. నల్లోలా శేఖర్ మడుపు వెంకటేష్ శ్రీను యాదవ్.జాకుల జంగయ్య మంత్రి యాదయ్య. బోసుపల్లి చంద్ర శేఖర్. దండే నరసింహా శ్రీనివాస్ మడుపు గోపాల్ నరాల చంద్ర పాల్ .ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## ఆర్టిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఏప్రిల్ 14:**
చౌటుప్పల్, నారాయణపురం మండల ఆర్టిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ మొదటి సమావేశం లో బాగంగా డా.బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చడం జరిగింది. అలాగే యూనియన్ లో జరిగే పలు కార్యక్రమాల గురించి చర్చించుకో వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు.పోలోజు శ్రీనివాసాచారి. ఉపాధ్యక్షు లు. దేవరకొండ పోతులూరా చారి. ప్రధాన కార్యదర్శి..కొమిరె వెంకటేశం.. కోశాధికారి. గుర్రం సంతోష్ కుమార్. సహాయ కార్యదర్శి.బొమ్మ శంకర్ ప్రచార కార్యదర్శి. మందుగుల శ్రీనివాసులు సభ్యులు. జోర్కచక్రపాణి.



మంచాల శ్రీను. జింక కిషోర్.వలిగొండ వంశీరామ్.గుండమల్ల నాగరాజు.పాల్గొన్నారు.

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

- స్వచ్ఛద.సేవ సామాజిక కార్యకర్తల వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 14**
డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్వచ్ఛత సేవ సామాజిక కార్యకర్తల వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు కందుల హనుమంతు, బ్లడ్ డొనేషన్ చేయడం జరిగింది. అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని ఆయన అన్నారు. ఆపదలో ఉన్న వారికి బ్లడ్ డొనేషన్ చేయడం ద్వారా ఒక ప్రాణాన్ని నిలబెట్టిన వాళ్ల అవుతామని, ఆయన అన్నారు. అంతేకాదు ఆరోగ్యపరంగా బిపి, షుగర్, మలేరియా లాంటి వ్యాధులకు మరియు ఆరోగ్యపరంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా, స్థానిక ఎస్సై మల్లయ్య పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వనం చంద్రశేఖర్, మేడి సంతోష్, మేడి రాజు, ఏలూరు రవి, కురుమేటి నవీన్, కళ్లెం వినయ్, డొనేషన్ చేసిన పోలీస్ కానిస్టేబుల్స్ రాఘవేందర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా:బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 14**
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రామన్నపేట మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో రామన్నపేట సెంటర్లో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేయడం జరిగింది. బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ జీవిత విధానం ప్రతి విద్యార్థికి ఒక స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. సమానత్వం, సమాజంలోని ప్రతి వ్యక్తికి గౌరవం, విద్య, మరియు హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిది. అంబేద్కర్ జయంతిని జ్ఞాపకంగా చేసుకుంటూ, మనమంతా సమానత్వాన్ని పాటించాలి, ఇతరుల హక్కులను గౌరవించాలి, మరియు భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాటిపాముల శ్రీకృష్ణ గౌడ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, బిజెపి నాయకులు బట్టే రమేష్, రేపాక లింగస్వామి, బెజ్జంకి శివకుమార్, మల్లయ్య, సంతోష్ ,మేడి మధు, బొడ్డుపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 14 :**
మండల పరిధి దామెర సమీప ఫంక్షన్ హాల్ లో BRS పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా భారత రాజ్యాంగ శిల్పి, మహానేత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మాజీ ఎమ్మెల్యే శ్రీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఘన నివాళు లర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "డా. అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం దేశ ప్రజలకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వము విలువలను కల్పించింది. ఆయన జీవిత చరిత్ర మనమందరికీ స్ఫూర్తిదాయకం. ప్రజల అభ్యున్నతే ఆయన లక్ష్యం అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే దిశగా మనం సమిష్టిగా కృషి చేయాలి" అని ఆకాంక్షించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఘన నివాళులు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 14 :**
భారత రాజ్యంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్బంగా చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ మన్మధ కుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 14 :**
సోమవారం రోజున పట్టణ కేంద్రం కందాల రంగారెడ్డి భవనంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని నిర్వహించడం జరిగింది, అంబేద్కర్ చిత్రపటంనికి నివాళులు అర్పించి, అనంతరం ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ సమావేశం, మండల అధ్యక్షులు ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు హాజరై మాట్లాడుతూ రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని,అంబేద్కర్ స్ఫూర్తిని తీసుకొని రాజ్యాంగ పరిరక్షణ కోసం కృషి చేయాలని, భారత రాజ్యాంగాన్ని కాపాడాలని, మూడు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్నటువంటి 5400 కోట్ల స్కాలర్షిప్ల విడుదల కాగా విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని స్కాలర్షిప్ లో విడుదల చేయక ప్రైవేటు డిగ్రీ అధ్యాపకులు డిగ్రీ పరీక్షలను బహిష్కరిస్తున్నారని ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులకు ఆటంకం కాకుండా చూడాలని అన్నారు అదేవిధంగా రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని ,చౌటుప్పలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీని నెరవేర్చాలని అన్నారు అంబేద్కర్ స్ఫూర్తిని తీసుకొని విద్యార్థులు పోరాటాలకు రావాలని సూచించారు ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్, మాజీ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు పల్లె శివకుమార్, బర్రె రాజు, మండల ఉపాధ్యక్షులు రుద్రగోని మధు, ఈరిగి వరుణ్ తేజ, బండారి విక్రమ్ మండల నాయకులు చింతల మణికంత, చీమకాండ్ల కిషోర్ వంశీ, పవన్ తదితరులు పాల్గొన్నారు .

## డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ, గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 14 :**





భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ పరిధి 26, 27, బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్, ఇటుకల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను లింగోజుగూడెంలో నిర్వహించారు, బిజెపి 45 వ ఆవిర్భావ దినోత్సవం లో భాగంగా మున్సిపల్ 19 వ వార్డు పరిది భారత్ నగర్ లో మహిళామోర్చ నాయకురాలు తడక సురేఖ భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిపి, అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా పూలమాల వేసి స్వచ్ఛ్ భారత్ చేశారు, లక్కారం పరిధి 8 వ వార్డు 54 భూతు లో గావ్ చలో, బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, దాసోజు భిక్షమాచారి, వనం ధనంజయ, కడారి ఐలయ్య, గట్టు మొగలయ్య, గోశిక పురుషోత్తం, ఉడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం, కడవేరు పాండు, పాలెం అశోక్, కానుగు కొండల్, మరగని గణేష్, గోశిక నీరజ, మాలిగే రవి, పాశం భారత్, పోలోజు రామాచారి, గోపన బోయిన నరేష్, ఆకుల శ్రీనివాస్ రెడ్డి, అనంతరెడ్డి, రాజాపేట అశోక్, గోశిక ధనుంజయ, చింతకింది సంపత్, లింగస్వామి, గోశిక నరహరి, బాతరాజు లింగస్వామి, శివశంకర్ తడక ప్రమీల, కేతమ్మ, ముత్తమ్మ, సత్యమ్మ, వివిధ పదాధికారులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ఘనంగా వేడుకలు..



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 14 :**
మున్సిపల్ కేంద్రంలో వలిగొండ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, అంబేద్కర్ సీనియర్ నాయకులు కొరగొని లింగస్వామి, బోదుల నర్సింహా, ఆరుట్ల యాదయ్య, ఉదరి యాదయ్య, ఆరుట్ల యాదయ్య, మాట్లాడుతూ అంబేద్కర్ దళితులకే కాకుండా సంపంద వర్గాలకు న్యాయం చేసిన వ్యక్తి అని కొనియాడారు.డాక్టర్ అంబేద్కర్ ఒక సామాజిక సంస్కర్త, న్యాయవేత్త, ఆర్థికవేత్త, రచయిత, బహుభాషావేత్త, పండితుడు మరియు వివిధ మతాల ఆలోచనాపరుడు 1936 ఆగస్టు 15న, ఆయన అణగారిన వర్గాల ప్రయోజనాలను కాపాడటానికి, ఎక్కువగా శ్రామిక వర్గ ప్రజలను కలిగి ఉన్న ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించారు. 1942 సంవత్సరంలో ఆయన భారత గవర్నర్ జనరల్ కార్యనిర్వాహక మండలిలో కార్మిక సభ్యుడిగా నియమితులయ్యారు. 1946 సంవత్సరంలో, ఆయన బెంగాల్ నుండి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. అదే సమయంలో అతను తన "శూద్రుడు ఎవరు?" అనే పుస్తకాన్ని ప్రచురించాడు. ప్రచురించబడింది 1990 సంవత్సరంలో, ఆయనకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' లభించింది అన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బోదుల లింగస్వామి, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల శేఖర్, మాజీ కౌన్సిలర్ కొరగొని లింగస్వామి, బోదుల నర్సింహా, ఆరుట్ల యాదయ్య, ఉదరి యాదయ్య, ఆరుట్ల యాదయ్య, బోయ రామచంద్రం, ఆరుట్ల నర్సింహా, బోదుల రామచంద్రం, పురు శంకర్, ఉదరి నరేష్, పురు నరేష్, ఆరుట్ల రాజు,గణేష్,సాయి జీవన్, శశికిరణ్, విగ్నేష్, రాకేష్, సాయి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బొడ్డు శ్రవణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, బోయ రాము, సుక్క సుదర్శన్, చింతల సాయిలు, పస్తం గంగ రాములు, తూర్పాటి శంకర్, ఉదరి నరసింహ, అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులో నింపిన యోధుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్.

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్



**రామన్నపేట వెలుతురు న్యూస్ 14**
బడుగు బలహీన మరియు అనగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన యోధుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ అన్నారు.సోమవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా, రామన్నపేట మండల కేంద్రంలో సిపిఐ మరియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగాన్ని రచించి ప్రపంచానికి ఆదర్శంగా, నిలిచిన మహనీయుడు, బానిస సంకెళ్లను తెంచి కులమతాలు తేడా లేకుండా చీకటి జీవితాల్లో వెలుగు నింపిన మహా యోధుడు, భీమ్ రావ్ అంబేద్కర్ అని అన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు జరుగుతున్నాయని, దాన్ని ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలు ఐక్యంగా ఉండి వాటిని తిప్పి కొట్టాలని వారు.తెలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే నరసింహ, ఏఐటీయూసీ మండల కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఊట్కూరి భగవంత, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కందుకూరి దుర్యోధన్, ప్రధాన కార్యదర్శి నంగునూరి యాదయ్య, పెండెం నర్సింహా, పర్శ సుదర్శన్, ఉట్కూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 14**
బిజెపి ఆధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రంలో భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీనుల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన సమసమజ స్వప్నికుడు,దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్బంగా వారికీ ఘన నివాళులు అర్పించిన వారిలో బిజెపి సీనియర్ నాయకులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి,కొమ్ము యాదయ్య,కట్కూరి బిక్షపతి,నకిరేకంటి సుదర్శన్,కొడారి వెంకటేష్ యాదవ్,కూనూరు సుధాకర్,కానుకుర్తి అంజయ్య,రుద్రా గణేష్,గుంటోజు కృష్ణమాచారి పొట్లపెల్లి మురళి,నకిరేకంటి రవి,సంగిశెట్టి వేణుగోపాల్,వంగాల లక్ష్మణ్,మేడి మధు,బొడ్డుపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 14**
మండల కేంద్రంలో సోమవారం రోజు ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా, మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరాన్ని రామన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రక్తదానం చేసి ఎంతోమందికి ప్రాణదాతలు అవుతున్నందుకు సామాజిక సేవ కార్యకర్తలను అభినందించారు, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని వారు కోరారు, పోలీస్ శాఖ నుండి పోలీస్ సిబ్బంది మేము కూడా ముందు ఉండి రక్తదానం చేస్తామని రక్త దానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో సామాజిక సేవ కార్యకర్త నోముల యాదగిరి, మేడి సంతోష్, మేడి రాజు, డాక్టర్ కురుమెటి నవీన్ కుమార్, వినయ్, నోముల ప్రవీణ్ కుమార్, నోముల విష్ణు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 14**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మరియు హైదరాబాద్ ట్యాంకు బండి నందు గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, మరియు ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కర కంటి మొగులయ్య. కార్యదర్శి మాస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 14 :**
మండలంలోని కొయ్యలగూడెం, కైతాపురం ,దర్మోజిగూడెం మండలంలోని వివిధ గ్రామాల్లో భారతియ జనతాపార్టీ ఆధ్వర్యంలో 134 వ అంబేద్కర్ గారి జయంతి చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కైరంకొండ అశోక్ మండల అధ్యక్షులు, దూడల బిక్షం గౌడ్, రిక్కల సుధాకర్ రెడ్డి, కంది లక్ష్మారెడ్డి, దాసోజు భిక్షమాచారి, శగ చంద్రశేఖర్ రెడ్డి పొట్టబతిని బాలరత్నం అల్మాసి పేట గౌతమ్, పక్కిర్ శ్రీనివాస్ రెడ్డి చిలువేరు రామశంకర్, పులిగిల్ల శ్రీనివాస్ చారి, రేవెల్లి సత్యనారాయణ, హరి నవీన్, మిరియాల చంద్రమౌళి, జెల్లా లవ కుమార్ గునుగంటి స్వామి గౌడ్, పూజారి నరసింహ, బక్క యాదయ్య , బాతురాజు ఆంజనేయులు, బక్క పాండు గ్రామ నాయకులు భాతరాజ సైదులు, ఉర సృజన్ కుమార్, ఎరుకల స్వామి గౌడ్, చిలువేరు శివ, నత్తి కృష్ణ, చీమకండ్ల మధు, దోర్నాల ప్రశాంత్, దేవరకొండ సైదాచారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల మీద జరుగుతున్న దాడులు ఖండించాలి




**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 14 :**
భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 134వ జయంతి కార్యక్రమానీ చిత్రపటానికి గజమాలతో నివాళులర్పించడం అయినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత భారత దేశ పౌరులపై ఉందని అన్నారు, అదేవిధంగా మైనార్టీల మీద జరుగుతున్న దాడులను ఖండించాలని ప్రజాతంత్ర వాదులను కోరారు. రాజ్యాంగము మనకు కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు తెలుసుకొని చైతన్యవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖయ్యూం పాషా, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు భోదాసు నరేష్, రత్నం శ్రీకాంత్, నత్తి నరేష్ డివైఎఫ్ఐ నాయకులు గండాన్ని లక్ష్మీపతి, యానాల రాజశేఖర్ రెడ్డి, ఎండి ఖాసీ, పల్లె శివ, బర్రె రాజు తదితరులు పాల్గొన్నారు .

## పంతంగిలో గావ్ చలో, బస్తి చలో కార్యక్రమం, అంబేద్కర్ జయంతి వేడుకలు చేసిన బిజెపి నేతలు

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 13 :**
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పంతంగి గ్రామంలో గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో దేవాలయాన్ని శుభ్రపరిచి పూజ చేసి, అంబేద్కర్ కు పూలమాలేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది, గ్రామంలో ప్రజలతో కేంద్రం అందిస్తున్నటువంటి పథకాల గురించి ,పీఎం కిసాన్, కరువు పని పోయే వారికి డబ్బులు సక్రమంగా పడుతున్నాయో లేదో చర్చించారు . ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శాగ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు చినుకాని మల్లేష్ యాదవ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ని రెండుసార్లు ఓడించిన పార్టీలే ఇవాళ ఆయనను సొంతం చేసుకునే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఏప్రిల్ 14:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా సంస్థాన్ నారాయణపురం బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం అంబేద్కర్ సంఘం వారు ఏర్పాటు చేసిన సభలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ పుట్టిన స్థలాన్ని, చదువుకున్న




స్థలాన్ని, ఆయన నివసించిన స్థలాన్ని, ఆయన దీక్ష తీసుకున్న స్థలాన్ని, ఆయన నిర్యాణ స్థలాన్ని ఐదింటిని కలిపి పంచ తీర్థాలుగా అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్ది నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్రం ప్రభుత్వం. అంబేద్కర్ ఆశయాలను ప్రజలందరూ ఆదర్శంగా తీసుకోవడం కోసం భారత ప్రధాని నరేంద్ర మోదీ పంచ తీర్థా లను దేశ ప్రజలకు అంకితం చేశారు. అంతేకాకుండా ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి అభ్యర్థి జవహర్లాల్ నెహ్రూ గారు తన ఇంట్లో వంట మనిషిని పెట్టి వారిని ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడించి ఇవాళ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అంబేద్కర్ ని సొంతం చేసుకునే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. అదే భారతీయ జనతా పార్టీ నాటి జన సంఘ్ వారిని రాజ్యసభకు ఎంపిక చేసి పార్లమెంటుకు పంపిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. అంబేద్కర్ అంటేనే అసహ్యించుకునే కాంగ్రెస్ పార్టీ కనీసం పార్లమెంట్లో వారి చిత్రపటాన్ని కూడా పెట్టకుండా ఇవాళ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడడం వారి అవివేకానికి నిదర్శనం అని వారు అన్నారు.కానీ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడినాక ఆనాడు అటల్ బిహారి వాజ్పేయి నేతృత్వంలో వారి యొక్క చిత్రపటాన్ని పార్లమెంటులో పెట్టడమే కాకుండా, వారికి భారతరత్న బిరుదునిచ్చి ఘనంగా సత్కరించి గౌరవించిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నేడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు అంబేద్కర్ ఆశయాలను తూచా తప్పకుండా తన మంత్రివర్గంతో పాటు దేశంలో అట్టడుగు స్థాయిలో ఉన్న కడు బీదల వర్గాల కూడా అంత్యోదయ సిద్ధాంతంతో చిట్టచివరి పేదవాడి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేవిధంగా తన పరిపాలన కొనసాగిస్తున్నాడని తెలుపుతూ అంబేద్కరిస్టులు దేశ ప్రజలందరూ కూడా దేశ అభివృద్ధి,సంక్షేమ పథకాలలో దూసుకుపోతూ అన్ని రంగాలలో ప్రపంచ దేశాల మన్ననలను పొందుతున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ కి భారతీయ,జనతా పార్టీకి మద్దతుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి,రాష్ట్ర నాయకులు సాగర్ల లింగయ్య, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సూర్వి వెంకటేష్ గౌడ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథరెడ్డి, నారాయణపురం బూత్ అధ్యక్షులు గొల్లూరు సాయి సాగర్ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు, సంఘం కట్టా గాలిబ్, మందుగుల బాలకృష్ణ, గుండమళ్ళ సత్తి, బల్లెం రామస్వామి కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, షరీఫ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు... అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం...

**ఎల్ బీ నగర్, వెలుతురు ఏప్రిల్ 14:**
అపరమేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భావితరాలకు దిక్సూచి డా: భీం రావ్ అంబేద్కర్ పుట్టిన రోజు వేడుకను పురస్కరించుకుని మధర్ థెరిస్సా ఆశ్రయ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఎల్ బీ నగర్ రింగ్ రోడ్డు ప్రధాన కూడలిలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా ఆశ్రయ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలను కొనసాగించకపోతే భావితరాలకు మనుగడ లేదనీ, అంబేద్కర్ అందరివాడు కాని కొన్ని వర్గాలవారు ఆయనను కొన్ని వర్గాలకే పరిమితం చేశారని ప్రపంచంలో ఆయనకున్న అపార అనుభవం, ముందు చూపు ఎవ్వరికీ లేదని పేర్కొన్నారు. భవిష్యత్తులో అణగారిన వర్గాల పరిస్థితి ఎలా ఉంటుందో ముందే పసిగట్టిన అపర మేధావి అంబేద్కర్ అని కొనియాడారు.





అంబేద్కర్ పోరాడింది కేవలము ఎస్సీ ఎస్టీ బీసీ ల కోసమే కాదు అగ్ర వర్ణాలలో అట్టడుగు స్థాయిలో ఉన్న దళిత వర్గాలకోసం కూడా ఎనలేని కృషీ చేశారని తెలిపారు. ఇప్పుడు అనుభవిస్తున్న ఓటు హక్కు, మగవారితో మహిళలకు కూడా సమాన హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ కే చెందుతుందని అన్నారు. దళితుల ఆశా జ్యోతీ, పేదల పాలిట పెన్నిధి డా. భీమ్ రావ్ అంబేద్కర్ పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజు ఎల్ బీ నగర్ రింగ్ రోడ్ దగ్గర సుమారు 2000 మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిచమన్నారు. ఎల్ బీ నగర్ ప్రధాన కూడలిలో అంబేద్కర్ పుట్టినరోజు సంధర్భంగా బాటసారుల దహార్తిని తీర్చే కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలనే ఉద్దేశంతో పే బ్యాక్ టు సొసైటీ నినాదంతో మా ఫౌండేషన్ అనేక సేవా కార్యక్రమాలు గతంలో నిర్వహించడం జరిగిందని ఇదే ఎల్ బీ నగర్ కూడలిలో గత 5 సంవత్సరాలుగా చలి వేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని. బాట సారుల దాహార్తిని తీర్చే ఈ కార్యక్రమాన్ని, అలాగే పలువురు పేద నిరుపేద విద్యార్థులకు బుక్స్ ఇవ్వడం, నిర్భాగ్యులకు బెడ్ షీట్లు పంచడం, కరోనా సమయంలో ఆకలితో ఉన్న వారితో భోజనాలను పంపిణీ చేయడం లాంటి పలు సేవా కార్యక్రమాలు మా ఫౌండేషన్ ద్వారా చేశామని గుర్తు చేసుకున్నారు. రాబోయే రోజుల్లో మా మధర్ థెరిస్సా ఆశ్రయ ఫౌండేషన్ తరపునా అత్యవసర సమయంలో ఒక అంబులెన్స్ కూడా ఏర్పాటు చేసే ఆలోచన ఉన్నదని ఫౌండేషన్ ఛైర్మెన్ సి.దస్తయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మధర్ థెరిస్సా ఆశ్రయ ఫౌండేషన్ వైస్ ప్రసిడెంట్ మండల డానియల్, జనరల్ సెక్రటరీ అనపోసల రామస్వామి. నేటి న్యాయం పత్రిక చీఫ్ ఎడిటర్ వెంకట రమణ, జనంకలం పత్రిక ఎడిటర్ యాదయ్య, ధ్వని పత్రిక రిపోర్టర్ వాణీ, రిపోర్టర్ శ్రవణ్ కుమార్.సుధ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మునుగోడు వెలుతురు ఏప్రిల్ 14 :**
నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలో మునుగోడు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు గాదరి శరణార్థి,గోలి చెన్నకేశవులు,గోలి మారయ్య,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెరుమాల్ల ప్రమోద్ కుమార్ లు సంఘం సభ్యులతో, గ్రామస్తులతో కలిసి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళు లర్పించారు..అనంతరం చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు..బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సాదించాలనీ కోరారు..ఈ కార్యక్రమంలో పెరుమాల్ల నరసింహ,బొల్లు సైదులు,ముచ్చపోతుల శ్రీకాంత్, రెడ్డిమల్ల యాదగిరి,పెరుమాల్ల ప్రణయ్ కుమార్,బెల్లపు బాల శివరాజు,పెరుమాల్ల ప్రతాప్, పెరుమాల్ల వెంకటేశ్వర్లు,కట్ట నరసింహ,ముచ్చపోతుల





తరుణ్,గంగుల కృష్ణయ్య,, పాల్గొన్నారు.

## ఘనంగా అంబేత్కర్ జయంతి వేడుకలు

● అనంత చంద్ర శేఖర్ గౌడ్

**చండూరు వెలుతురు ఏప్రిల్ 14:**
సోమవారం రోజున చండూరు మున్సిపాలిటీ ఇందిరా గాంధీ చౌరస్తాలో చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యం లో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వ హించారు ఈ సందర్భంగా వారి



ఆశయాల సాధన కోసం కృషి చేయాలని వారి చేసిన త్యాగాలను కొనియాడారు... కార్య క్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచులు కల్మికొండ జనార్ధన్, నల్లగంటి మల్లేశం నాయకులు మహిళా అధ్యక్షురాలు పల్లవి, కటింగు రామ్మూర్తి ,కల్లెట్ల మారయ్య, పున్నా ధర్మేందర్, బీవ నపల్లి శేఖర్, పన్నాల లింగయ్య, గండూరి జనార్ధన్, మాస కృష్ణ, కాంగ్రెస్ SC సెల్ అధ్యక్షులు ఇరిగి శంకర్ ఇరిగి వెంకటేశం, ఇరిగి మల్లేశం, ఇడికూడ శ్రీను, యాదయ్య, కడారి ఆంజనేయులు,మల్లేష్,కిరణ్ , కన్నేబోయిన నాగరాజు, జావిద్ ,నల్ల చంద్రయ్యా తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ అందరివాడు

● తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్



**చేగుంట వెలుతురు ఏప్రిల్ 14:**
చేగుంట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన ఉపాధ్యాయ సంఘ నాయకులు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని, రాజ్యాంగ రచనలో, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపనలో, అనగారిన వర్గాల అభివృద్ధి లో కీలక పాత్ర వహించాడని, గొప్ప ప్రజాస్వామ్యవాదని, కుల, మత, భాష ఆధారంగా విభజన ఉండరాదని, ఆర్య ద్రవిడ విభజన వలన ప్రయోజనం పొందే సమయంలో ఆర్య దండయాత్ర సిద్ధాంతాన్ని వ్యతిరేకించాడని వారన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల ఎస్ టి యు, తపస్ అధ్యక్షులు మనోహర్ రావు, రావుల వెంకటేష్, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు వరాల నరసింహులు, పాండు, నందు, రామకృష్ణ, రమేష్,సిద్ధి రాములు, సత్యనారాయణ, పులి రమేష్,విష్ణు తదితరులు పాల్గొన్నారు

# ఉద్రిక్త పరిస్థితులలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**రాత్రికి రాత్రే నడిరోడ్డుపై గద్దె నిర్మించి విగ్రహం ఏర్పాటు చేసిన దళిత నాయకులు**

**ఇరుకు రోడ్డులో ఇబ్బందులు ఎదురవుతాయన్న అధికారులు**

**శివాజీ విగ్రహ ఏర్పాటుకు తమకు అనుమతి ఇవ్వాలని కురుణ యువజన సంఘాల నాయకులు**









**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 14:**
మెదక్ జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారంలో తీవ్ర ఉద్రిక్తతల మధ్య సోమవారం అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగింది. మండల కేంద్రమైన కొల్చారం బస్టాండ్ వద్ద గ్రామంలోకి వెళ్లే రోడ్డుపై అర్ధరాత్రి కొంతమంది గద్ద కింది హరిజనవాడకు చెందిన దళితులు గద్దెను నిర్మించి అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహ ఏర్పాటు కోసం గద్దె నిర్మాణం చేసేటప్పుడు పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు అడ్డుకోకపోవడంతోటే రోడ్డు నడుమధ్యలో విగ్రహం ఏర్పాటు చేశారని, తాము కూడా నడిరోడ్డుపైనే చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అనుమతి ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి కి ఫోన్ చేశారు. దాంతో పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించి నడిరోడ్డుపై అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం భవిష్యత్తులో సమస్యలు వస్తాయని పంచాయతీ కార్యదర్శి, ఎస్సై లు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసినవారిని, మరోచోట విగ్రహం ఏర్పాటు చేసుకోవాలని పలు స్థలాలను చూయించి సముదాయించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంత నచ్చ చెప్పినా వినలేదు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాట్లో వివాదాన్ని కలెక్టర్కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన గద్ద కింది హరిజనవాడ కు చెందిన దళితులు పూలదండలు, కొబ్బరికాయలు, టపాసులు తీసుకొని వచ్చారు. ఎస్సై మమ్మద్ గౌస్, డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, గిర్దవర్ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి అంజయ్య లు పైతర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు మరెల్లి అనిల్ తో చర్చలు జరిపి భవిష్యత్తులో సమస్యలు రాకుండా వారిని ఒప్పించాలని తెలిపారు. వారు అందుకు అంగీకరించకుండా ఒక్కసారి గా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలదండలు వేసి కొబ్బరికాయలు కొట్టి, టపాసులు కాల్చారు. ఈ కార్యక్రమంలో దోమకొండ సత్యనారాయణ, దోమకొండ శేకులు, ఎర్రోళ్ల శ్రీనివాస్, రాజిగారి కృష్ణ, బొల్లి శేకులు, నీరుడి శివయ్య, చౌటకూరి రాజు, బొల్లి రాజు, నీరుడి అనిల్, సోక్కొల్లా మహేందర్, బొల్లి పోచయ్య, బొల్లి యేసు, నీరుడి శంకర్, నీరుడి అశోక్, నీరుడి మహేష్ , దోమకొండ సిద్దిరాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి





**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 14:**
అపర మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కొల్చారంలో అఖిలపక్ష నాయకుల సమక్షంలో హరిజన కాలనీ ప్రధాన మార్గానికి ఎదురుగా మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి నిర్ణయించిన స్థలంలో జెండా ఆవిష్కరించి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు జూలకంటి సంగమేశ్వర్, రాజా గౌడ్, ముత్యం ప్రవీణ్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం రాసి ఉండకపోతే ఈరోజు భారత సమాజం స్వేచ్ఛ వాయువులు పీల్చేవారు కాదన్నారు. నిమ్న, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ మెలిగారన్నారు. ప్రపంచ మేధావులలో మొదటి స్థానం ఆక్రమించిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ కు 35 డాక్టరేట్ బిరుదులు ప్రకటించబడ్డాయని, ఇప్పటివరకు అన్ని బిరుదులు సాధించిన మేధావి మరొకరు లేరన్నారు. నేటి సమాజం అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్, కరెంటు రాజా గౌడ్, ముత్యం ప్రవీణ్ కుమార్, పాంద్ర వెంకటేశం, బేగరి సంజీవరావు, దోమకొండ సత్యం, నిమ్మ గళ్ళ ఆంజనేయులు, రాజేందర్ గౌడ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు సన్మానం



**వెలుతురు నారాయణఖేడ్ ఏప్రిల్ 14 .**
సంగారెడ్డి జిల్లా ఇటీవల నియామకమైన పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ కి పద్మశాలి సంఘం శ్రీ భక్త మార్కండేయ ఆలయ కమిటీ సభ్యుల ద్వారా ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని సోమవారము శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో నిర్వహించారు. సోమవారం సందర్భంగా చంద్రమౌళీశ్వరుడి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పిఆర్టియు సభ్యులతో కలిసి పాల్గొన్న గుండు లక్ష్మణ్ కి పిఆర్టియు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు చిప్ప అనంతం, గున్నాల నరసింహులు, సామల బశెట్టి సామల సంగన్న, నక్క నరసింహులు, గుజ్జేటి శ్రీనివాస్, బాయిని శ్రీనివాస్, గోస్కె శ్రీనివాస్, గుండు శివకుమార్, దుర్గం సతీష్, జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మారుమూల ప్రాంతమైన నారాయణఖేడ్ నుండి తెలంగాణ రాష్ట్ర పిఆర్టియు అధ్యక్షునిగా ఎన్నికైన గుండు లక్ష్మణ్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పిఆర్టియు సభ్యులు పాండు రంగా రెడ్డి, నరసింహులు, పండరి, హనుమాన్లు, పద్మశాలి కుల బాంధవులు భక్తులు పాల్గొన్నారు.

## చంద్రమౌళీశ్వరుడికి పుష్పాభిషేకం



**వెలుతురు నారాయణఖేడ్ ఏప్రిల్ 14 .**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ వెంకటాపూర్ చౌరస్తా లో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం చంద్రమౌళీశ్వరుడికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకం మహాహారతి నిర్వహించగా మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తెల్లపూల అర్చన కార్యక్రమాలు కొనసాగించారు. కాగా ప్రతి సోమవారం భక్త మార్కండే ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో, భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. పూజా కార్యక్రమం అనంతరం పద్మశాలి మహిళా విభాగం తరపున భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమం చేపట్టారు.

## మనువాదంపై మహోద్యమమే అంబేద్కర్ ఆశయం

- **దళిత ,బలహీన వర్గాల బద్ధ శత్రువు బీజేపీ**
- **రాజ్యాంగ రక్షణ కోసం విశాల ఐక్య ఉదమాలు.**
- **డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్.**



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14 :**
సామాజిక విప్లవ స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ స్ఫూర్తితో మనువాదం పై మహోద్యమం నిర్మించాలని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134వ జయంతి వేడుకలను హిమైత్ నగర్ వై జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహంకు పూల మాలలు వేసి డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ నివాళులర్పించారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ అసమానతలపై పోరాడిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన కలలుగన్న సమాజం కోసం ప్రతి వ్యక్తి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ దేశంలో ఇప్పటికీ కులరక్కసితో ఎంతోమంది అవమానాలు పొందుతున్నారని ఆరోపించారు. అసమానతలు లేని సమాజం కోసం అంబేద్కర్ కృషి చేశారని ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రాసిన ఆయనకు సాటి రారని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తి తో కుల వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాన్ని చేపట్టాలన్నారు , ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం సామాజిక, న్యాయం కోసం పోరాడాలన్నారు . లాభాలు వచ్చే నవరత్నాలు లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చవుకగా బడా కార్పొరేట్ శక్తులకు బీజేపీ పాలనలో మోడీ అమ్ముతున్నాడని ప్రభుత్వ రంగం మొత్తం ప్రైవేటుపరం చేయడం ద్వారా దళిత గిరిజన బలహీనవర్గాలకు క్రమంగా రిజర్వేషన్లు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. సామాజిక న్యాయాన్ని సమాధి చేసి మనువాద రాజ్యాంగం అమలుకు మోడీ సిద్ధపడ్డాడని అన్నారు. కులరహిత సమాజం కోసం తన తుది శ్వాస వరకు కృషి చేసిన అంబేద్కర్ అడుగుజాడల్లో మతోన్మాద మనువాద శక్తులపై పోరాడలన్నారు. రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను బీసీ కులగణనను, ప్రభుత్వ రంగ సంస్థలను, సామాజిక న్యాయాన్ని మతసామరస్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డి హెచ్ పి ఎస్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి జేరుపోతుల కుమారస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే సహదేవ్, కొమ్ము బాబు, నాగరాజు, కొమురయ్య, కృష్ణమూర్తి, ఉమర్ ఖాన్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు ఘన నివాళి అర్పించిన ప్రజా సంఘాల నాయకులు



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎం.వి రమణ, గొర్రెలు మేకల పెంపకదార్ల సంఘం(GMPS) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డివైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ లు ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడిచే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నిస్తుందని అన్నారు. దళితులు గిరిజనులు బలహీన వర్గాలపై దాడులు పెరిగాయని అన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడమే అంబేద్కర్ కు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:**
భారతీయ రాజకీయవేత్త, సంఘ సంస్కర్త అయిన డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా లోయర్ ట్యాంక్ బండ్ దగ్గర అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ భారతదేశంలో తరతరాలుగా వస్తున్న దురాచారాలకు అడ్డుకట్ట వేసి దళిత, నిమ్న, అంటరాని వర్గాల వారికి బంధువై నిలిచారు.మనుస్మృతి ఆచారాలను సమాధి చేసిన ఘనత బీఆర్ అంబేద్కర్ గారికే దక్కుతుందని తెలిపారు. అంబేద్కర్ సాగించిన విద్యా ప్రయాణం నేటి యువతకు మార్గదర్శకమన్నారు. తోటి విద్యార్థులతో క్లాస్ రూమ్ లో కూర్చునే అవకాశం లేక,వీధి దీపాల కింద చదువు కొనసాగించిన అంబేద్కర్ గారు న్యూయార్క్‌లో ఎంఏ, పీహెచ్‌డీ పూర్తిచేశారంటే ఆయన సంకల్పం ఎంత గొప్పదై ఉంటుందో మనమంతా తెలుసుకోవాలని చెప్పారు.

## రాజీవ్ యువ వికాసం పథకం గడువు పెంచినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:**
యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు పొడిగించాలని బీసీ సంక్షేమ సంఘం తరపున విజ్ఞప్తి చేసినందుకు ఈ నెల 24 వరకు పొడగిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బీసీ పొలిటికల్ జెఏసి శ్రీరంగాపుర్ మండల అధ్యక్షునిగా ధర్మేంద్ర సాగర్

**వనపర్తి జిల్లా వెలుతురు ఏప్రిల్ 14:**
బీసీ పొలిటికల్ జెఏసి శ్రీరంగపూర్ మండల నూతన అధ్యక్షుడిగా ధర్మేంద్ర సాగర్ ఎన్నికయ్యారు.బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆదేశాల మేరకు రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని సాగర కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇంతకు ముందు అధ్యక్షుడిగా పనిచేసిన గౌనికాడి నాగరాజు యాదవ్ గారిని మండల గౌరవ అధ్యక్షునిగా, అస్కని రమేష్ గారిని మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన ధర్మేంద్ర సాగర్, అస్కని రమేష్ మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతామన్నారు. త్వరలో మండలంలోని అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి రాబోవు పంచాయతీ మరియు స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని వారు తెలిపారు. డా. బిఆర్ అంబేడ్కర్ గారి జయంతిని పురస్కరించుకుని నూతన అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, రామన్ గౌడ్, గుంటి రవి సాగర్, కురుమూర్తి, రాజేష్, రవి నాయుడు, ప్రవీణ్ గౌడ్, సుమన్, బీసన్న, రమేష్ గౌడ్ వెంకటేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు



# రాజ్యాంగ రక్షణ ఉద్యమాలే అంబేద్కర్ కు నివాళులు

- అంబేద్కర్ ఆశయ విరోధి ఆర్ఎస్ఎస్ బిజెపి
- మనువాదంతో పెట్రేగిపోతున్న విద్వేషాలు
- పూలే అంబేద్కర్ జన జాతర బైక్ ర్యాలీలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:**

మనువాదుల అండదండలతో పెట్రేగిపోతూ ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే ఉన్మాద శక్తులను ప్రతిఘటించడానికి రాజ్యాంగ రక్షణ కోసం జరిగే ఉద్యమాలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు అన్నారు కెవిపిఎస్ గ్రేటర్ హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో గోల్కొండ క్రాస్ రోడ్ నుంచి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు జెండా ఊపిబైక్ ర్యాలీని జెండా ప్రారంభించారు. అంబేద్కర్ చిత్రపటాలు చేబుని కెవిపిఎస్ కార్యకర్తలు బైక్



ర్యాలీలో మనువాదం నశించాలి రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగంపై ప్రమాణం చేసి మనుస్మృతి మెదళ్ళతో పనిచేస్తున్న మనువాదుల వల్ల దేశంలో మతవిద్వేషాలు పెట్టేగిపోతున్నాయని చెప్పారు . రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని విమర్శించారు .అంబేద్కర్ విగ్రహాలకు మొక్కి అంబేద్కర్ ఆశయాలను తొక్కే మనువాదులు దేశాన్ని పాలించడం ఈ దేశం యొక్క దౌర్భాగ్య పరిస్థితికి నిదర్శనం అన్నారు. రాజ్యాంగ లోని ప్రజాస్వామ్యం ఫెడరలిజం లౌకికతత్వం సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ మౌలిక పునాదులు పెకిలిస్తున్నారని విమర్శించారు.రాజ్యాంగ హక్కులను కేంద్ర బిజెపి సర్కార్ నాశనం చేస్తుందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో దళితులపై 300 రెట్లు దాడులు దౌర్జన్యాలు పెరిగాయన్నారు దళితులు అత్యధికంగా రెక్కలే ఆస్తులుగా నమ్ముకొని బ్రతుకుతున్న వ్యవసాయ కూలీలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో నిధులు కోత పెట్టి అట్టడుగు ప్రజల పొట్టలు కొడుతున్నారని విమర్శించారు .ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని నీరుగార్చి దళితులకు బడ్జెట్ కూడా దక్కనీయకుండా ద్రోహం చేస్తున్నారని విమర్శించారు బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులను టార్గెట్ చేసి దౌర్జన్యాలు చేస్తున్నారని విమర్శించారు భూములు జాతీయిదేకరణ చేయాలని పరిశ్రమలలో కార్మికులకు యాజమాన్య వాటా ఉండాలని మహిళా సమానత్వం కోరుతూ అంబేద్కర్ చేసిన కృషి అమోఘమైందన్నారు. నేటి పాలకులు అంబేద్కర్ విగ్రహాలకు మొక్కుతూ ఆయన లక్ష్యాలను తొక్కుతున్నారని విమర్శించారు మతం వ్యక్తిగత విశ్వాసమని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆర్టికల్ 25 ద్వారా స్పష్టంగా పేర్కొంటే నేటి పాలకులు మతంతో దేవుడితో రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు .దేశంలో అంబేద్కర్ పూలే ఆశయ వారసులు మతవిద్వేషాలు రెచ్చగొట్టే మతోన్మాదులకు ఎక్కడికి అక్కడ ప్రతికటించాలన్నారు పూలే అంబేద్కర్ జన జాతర కుల వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు కెవిపిఎస్ శ్రీకారం చుట్టిందన్నారు సామాజిక న్యాయం కోసం సాగే ఉద్యమంలో ప్రజలు ప్రత్యక్షంగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ నగర అధ్యక్షులు ఎం దశరథ్ అధ్యక్షత వహించగా నగర కార్యదర్శి బి సుబ్బారావు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎన్ మారన్న కెవిపిఎస్,పిఎన్ఎం జిల్లా నాయకులు ఆర్ వెంకటేష్ టి మహేందర్ బి పవన్ నరసింహా జి.రాములు కృష్ణస్వామి వీరన్న భీమయ్య, రమేష్ ,రాజు బి వీరాచారి శేఖర్, ఎం డి జావీద్ అశోక్ రెడ్డి విమల రోజా హస్మి తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగ నిర్మాత డా, బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ నగేష్









**ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:**

సోమవారం రోజున అదిలాబాదు రూరల్ మండలం చాందా(టి) గ్రామంలో సమిష్టి గ్రామ ప్రజల సమన్వయంతో అంబేద్కర్ యూత్ వెల్పర్ అధ్యక్షులు పోతరాజు శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే పాయాల్ శంకర్, ఎంపీ గోడం నగేష్ హాజరై ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ మేధావి అట్టడుగు అనగారిన వర్గాలకు వెలుగు దీపమై ఈ భారతదేశ ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం తో కూడిన ఒక గొప్ప రాజ్యాంగాన్ని రాసి హక్కులను ప్రసాదించిన మహనీయులు అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా ఈ గ్రామంలో విగ్రహావిష్కరణ చేయడం చాలా సంతోషంగా ఉందని వారి ఆశయాలు లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో నడుచుకోవాలని పిలుపునిచ్చారు.. ఎంపీ గొడం నగేష్ గారు మాట్లాడుతూ.. ఈ దేశంలో అన్ని వర్గాల సంక్షేమాన్ని దూర దృష్టి కోణంతో ఆలోచించి స్వేచ్ఛ వాయువులను ప్రజలందరికీ పంచిన మహనీయుడు అంబేద్కర్ గారు ఈరోజు ఈ పదవులు మేము అనుభవిస్తున్నామంటే అలాంటి మహనీయులు రాజ్యాంగబద్ధంగా అవకాశాలను దళిత బహుజన వర్గాలకు కల్పించడం వల్లనే సాధ్యమైందని గుర్తు చేస్తూ వారు కలలుగన్న ఆశయాలు లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకున్నప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించినట్టు అని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల అంబేద్కర్ విగ్రహం కమిటీని అభినందిస్తూ మరోసారి 134వ జయంతి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కూడాల స్వామి. జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్, రూరల్ మండల అధ్యక్షులు తరుడి శంకర్ బిజెపి జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానంద్ , ఎస్సి మోర్చా జిల్లా అష్టాక్ సుభాష్, బొజ్జం మహేందర్, బండారి అశోక్ సాకిపల్లి దేవన్న, రెంజర్ల రాజు, తరుడీ హన్మాండ్లు, సర్పంచ్ దరట్ల భాస్కర్, ఎంపిటిసి బోడగారి శ్రీనివాస్, పేర్క సత్యం, కప్రే మారుతి, సిందే ప్రమోద్, గుర్రాల ఆశన్న జిల్లపల్లి నవీన్ గజ్జల శంకర్, అశోక్ గ్రామస్తులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు తదితరులు..

# బేడబుడగజంగం మాదినం అంజయ్య ఆధ్వర్యంలో డా.బి.ఆర్.అంబెడ్కర్ గారి 134వ జయంతి

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:**

బేడబుడగజంగం సంగారెడ్డి జిల్లా బేడబుడగజంగం సలహాదారులు మరియు మహింద్రా & మహింద్రా ఎంప్లాయి మాదినం అంజయ్య గారి ఆధ్వర్యంలో డా.బి.ఆర్ అంబెడ్కర్ గారి జయంతిని పూలమాలలతో మరియు ఆటపాటలతో ఈ కారిక్రమం జర్పుకుంటుంది.మాదినం అంజయ్య మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారు. సోమవారం (ఏప్రిల్ 14) అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యావత్ భారతావని ఆయన దేశానికి అందించిన విలువైన సేవలను స్మరించుకుంటు వారికి మా బేడబుడగజంగం కమిటీ తరుపున మా నివాళులు. ఈ కారిక్రమంలో మాదినం అంజయ్య తో పాటు బైల్పటి రాములు,మాజీ సర్పంచ్ కొమారి జగదీశ్వర్, కడమంచి ఎల్లయ్య,ప్యార్ల నాగేష్,హనరాసి బేతాల్,మాదినం దుర్గాప్రసాద్,ప్యార్ల దశరథ్,బైల్పటి రావి,ప్యార్ల చందు,కొమారి మల్లేష్,మాదినం శివప్రసాద్, కడమంచి మోహన చంద్ర,హనరాసి సాయి ప్రణయ్,మాదినం హన్విక,హారిక పాల్గొన్నాడం జరిగింది.





## భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఇవే మా ఘన నివాళులు.

- టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబి కృష్ణ యాదవ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:**

భారత రాజ్యాంగ నిర్మాత, దళిత, బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఇవే మా ఘన నివాళులు. ట్యాంక్ బండ్ ..ఈ కార్యక్రమంలో టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్. తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు బండి రమేష్. రూబీ స్టీవెన్సన్..

## భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి జయంతిని ఘనంగా నిర్వహించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:**

సోమవారం రోజున భారత రాజ్యాంగ రచయిత భారతరత్న డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 134th జయంతి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ గారి ఆధ్వర్యంలో డివిజన్ లోని పలు ప్రాంతాలలో వారి చిత్రపటానికి పూలమారవేసి నివారణ అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్, నయీమ్, రాజేంద్రప్రసాద్, గ్యాని, మహేష్, Zaki, సాయి, బాలకృష్ణ, ప్రియ రాజ్, పూర్ణచందర్, సంజీవరెడ్డి, అఖిల్, సందీప్, శేఖర్, హితేష్, ఆదర్శ్, సుజాత, అనూష, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## భీంరావు అంబేద్కర్ మార్గం అనుసరణీయం

- తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్

**వెలుతురు,హైదరాబాద్ 14ఏప్రిల్:**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావు అంబేద్కర్ మార్గం అనుసరణీమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ అన్నారు. సోమవారం నగరంలోని బషీర్ బా గ్, చిక్కడపల్లి, అంబర్ పేట, ఎల్ బి నగర్, సికింద్రాబాద్, గోల్నాక, కాచిగూడ తదితర ప్రాంతాల్లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం దశరథ్ మాట్లాడు తూ..బడుగు బలహీన వర్గాల కోసం అంబేద్కర్ అందించిన సేవ లు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నైషధం సత్య నారాయణ మూర్తి, బస్తీ అధ్యక్షుడు రవి తదితరులు పాల్గొన్నారు.

## బెల్లూరి అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్





**ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:**

అదిలాబాద్ పట్టణంలోని బెల్లూరి అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదిలాబాద్ అదిలాబాద్ బిజెపి ఎంపీ నగేష్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం ప్రత్యేక పూజలు నిర్వహించారు మలయాళ సాంప్రదాయంలో భాగంగా నిర్వహించిన విషు పూజలో ఎమ్మెల్యే ఎంపీ తోపాటు. బిజెపి నేతలు పాల్గొన్నారు... ఆలయ కమిటీ నేతలకు ఘనంగా స్వాగతం పలికారు... పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి లక్ష్మీ విలాస్ సెట్ ఆధ్వర్యంలో పూజ నిర్వహించారు.. ఆలయ ప్రధాన పూజారి సంతోష్ శర్మ చేతుల మీదుగా పూజలు నిర్వహించగా, కౌట ప్రభాకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి ల భజన బృందం ఆకట్టుకున్నాయి.. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు దారుట్ల జీవన్, ప్రధాన కార్యదర్శి దాముక రవి, నరేష్, గురుస్వాములు గణేష్, మహేందర్, విజయ్, సుబ్బన్న, అన్నోజుల శ్రీనివాస్, మోహన్, లక్ష్మణ్, యువరాజ్, తోట సంతోష్ తదితరులు పాల్గొన్నారు...

## అంబేడ్కర్ స్ఫూర్తి కోసం పోరాడుదాం

● జయంతి సందర్భంగా బాబు, లోకేశ్ నివాళి



**అమరావతి,ఏప్రిల్14( వెలుతురు):**
రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని స్మరించుకున్నారు. ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా , స్వాతంత్రోద్యమ వీరుడిగా... ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తుచేసుకున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని తెలిపారు. దళితాభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నానని ఏపీ విద్య, ఐటీ– శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని చెప్పారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొనియాడారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని గుర్తుచేసుకున్నారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని స్మరించుకున్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టు–కుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

## రాణా దొరికాడు..మరి హెడ్లీ ఎక్కడ



**ముంబై, ఏప్రిల్ 14, ( వెలుతురు)**
2008 ముంబై ఉగ్రవాద దాడులలో కీలక కుట్రదారుడు తహవ్వుర్ రాణాను అమెరికా ప్రభుత్వం భారతదేశానికి అప్పగించిన నేపథ్యంలో.. మరొక ప్రధాన కుట్రదారుడు డేవిడ్ హెడ్లీని ఎప్పుడు తీసుకువస్తారనే చర్చ ఇప్పుడు దేశవ్యాప్తంగా జరుగుతోంది. అయితే అతడిని భారతదేశానికి తీసుకురావడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తోంది.ముంబై దాడులకు ముందు.. ఆ కుట్రలో కీలక పాత్ర పోషించిన డేవిడ్ కోల్మన్ హెడ్లీ ముంబైలో రెక్కీ నిర్వహించాడు. అతడికి అన్ని విధాలా రాణా సహాయం చేశాడు. ఇప్పుడు రాణాను అమెరికా ప్రభుత్వం భారతదేశానికి అప్పగించేంది. కానీ హెడ్లీని అప్పగించడానికి అమెరికా సిద్ధంగా లేదని తెలుస్తోంది. దీనికి చట్టపరమైన, దౌత్య, వ్యూహాత్మక కారణాలు ఉన్నాయని గూఢచారి వర్గాలు వెల్లడించాయి. 2010లోనే హెడ్లీ తనను భారత్, పాకిస్తాన్, డెన్మార్క్ దేశాలకు అప్పగించకూడదని అమెరికా అధికారులతో ఒప్పందం చేసుకున్నట్లు తెలియజేశారు. ఇది చట్టబద్ధమైన ఒప్పందమని.. రాణా వంటి కుట్రదారులకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇచ్చినందుకు బదులుగా అతనికి మరణశిక్ష నుంచి తప్పించుకున్నాడని ఆ వర్గాలు వివరించాయి. ముంబై దాడులలో తన పాత్ర, లష్కర్–ఎ–తోయిబా, పాకిస్తాన్ ISIతో సంబంధాల గురించి అతను అంగీకరించిన నేపథ్యంలో.. అమెరికా గూఢచారి సంస్థలకు అతను కీలకంగా మారాడుహెడ్లీని భారతదేశానికి అప్పగించడం వల్ల తమ దేశ గూఢచార కార్యకలాపాలు, ప్రస్తుత విచారణలకు అడ్డంకులు ఏర్పడతాయని అమెరికా భావిస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎఫ్‌బిఐ వంటి అమెరికన్ గూఢచారి సంస్థలతో అతనికి సంబంధాలు ఉన్నాయి. అతను గతంలో వాటికి రహస్య సమాచారం చేరవేస్తూ సీక్రెట్ ఇన్‌ఫార్మర్ గా పనిచేశాడని ఆ వర్గాలు వెల్లడించాయి. అలాగే ముంబై దాడి సమాచారం ముందుగానే అమెరికా గూఢచారి సంస్థల దృష్టికి వచ్చిందని, కానీ దానిని నివారించడానికి అమెరికా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోలేదని కొన్ని లీక్ అయిన డాక్యుమెంట్ల ద్వారా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో హెడ్లీని అప్పగించడం వల్ల అమెరికా సమాచార సేకరణ పద్ధతులు, ఉగ్రవాది–ఇన్‌ఫార్మర్‌గా హెడ్లీ వ్యవహారం బహిర్గతం కావచ్చని పేర్కొన్నారు. ముందస్తు ఒప్పందం ప్రకారం అతనికి మరణశిక్ష విధించకూడదు. కానీ అజ్మల్ కసబ్ వంటి ఉగ్రవాదుల విషయంలో కఠిన వైఖరి అనుసరించిన భారత్ ఈ షరతును అంగీకరించలేదని గూఢచారి వర్గాలు తెలిపాయి. ఇవన్నీ హెడ్లీ అప్పగింతకు అడ్డంకులుగా మారాయి.ట్రావెల్ ఏజెన్సీ నడుపుతున్న సమయంలో అతనికి హెడ్లీ పరిచయమయ్యాడు. ముంబై ఉగ్రదాడికి ముందు పాకిస్తానీ–అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ హెడ్లీతో రాణా సంబంధం కలిగి ఉండేవాడని భారత విచారణ ఏజెన్సీ అయిన ఎన్ఐఏ తెలిపింది. 26/11 దాడికి ముందు 8 సార్లు హెడ్లీ భారతదేశానికి వచ్చాడని.. ఆ సమయంలో 231 సార్లు రాణాతో సంప్రదింపులు జరిపాడని తెలిపింది. దాడులకు ముందు 2006, సెప్టెంబర్ 14న హెడ్లీ మొదటిసారి భారతదేశానికి వచ్చి రెక్కీ నిర్వహించాడని.. అప్పుడు 32 సార్లు రాణాతో మాట్లాడినట్లు పేర్కొంది. హెడ్లీ భారతదేశానికి వచ్చినప్పుడల్లా.. ఒకసారి 23 సార్లు, మరోసారి 40 సార్లు, మరొకసారి 66 సార్లు.. ఇలా అనేకసార్లు మాట్లాడినట్లు తెలిపింది. దాడులకు సంబంధించిన ప్రాంతాల ఎంపికలో హెడ్లీకి రాణా ఎలా సహాయం చేశాడో ఎన్ఐఏ డాక్యుమెంట్లు స్పష్టంగా వివరించాయి.26/11 ముంబై దాడుల ప్రధాన కుట్రదారుడు తహవుర్ రాణాను భారత జైలులో వీఐపీ ట్రీట్మెంట్ ఇస్తూ.. బిర్యానీలు పెట్టి పోషించకూడదని, అతడిని ఉరితీయాలని దేశ ప్రజలు సోషల్ మీడియా వేదికల ద్వారా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.వారిలో 2008లో ముంబై ఉగ్రవాద దాడుల నుండి అనేక మంది ప్రాణాలను కాపాడిన స్థానిక టీ విక్రేత 'చోటు చాయ్ వాలా' అలియాస్ మహ్మద్ తౌఫిక్ కూడా ఉన్నారు. ఉగ్రవాదులను అంతం చేయాలంటే దేశంలో కఠినమైన చట్టాలు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అజ్మల్ కసబ్‌కు ఇచ్చినట్లుగా తహవ్వుర్ రాణాకు ప్రత్యేక సెల్ లేదా, బిర్యానీ, ఇతర సౌకర్యాలు అందించాల్సిన అవసరం లేదన్నారు.

# దేశవ్యాప్తంగా హై అలెర్ట్...



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 14, ( వెలుతురు)**
దేశంలో ప్రస్తుతం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇప్పటికే వక్ఫ్ చట్టానికి నిరసనగా పలు రాష్ట్రాల్లో ముస్లింలు హింసాత్మక నిరసనలు చేస్తుండగా.. మరోవైపు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా సంస్థలు హెచ్చరికలు జారీ చేశాయి. ఈ నేపథ్యంలో కేంద్ర హోం శాఖ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేసింది. ముఖ్యంగా తీరప్రాంతాల నగరాలు అప్రమత్తంగా ఉండాలని, అక్కడ గస్తీ చర్యలు ముమ్మరం చేయాలని సూచించింది.2008లో ముంబైలో జరిగిన 26/11 ఉగ్రదాడిలో ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా ప్రవేశించి దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. ఆ దాడిలో ప్రధాన సూత్రధారి, కరుడుగట్టిన ఉగ్రవాది అయిన లష్కరే ఉగ్రవాది తహవూర్ రాణాని ఇటీవలే అమెరికా నుంచి భారత ప్రభుత్వం ఇండియాకు తీసుకువచ్చింది. అతడిని ఎన్ఐఏ అధికారులు ప్రస్తుతం విచారణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దేశంలో మరోసారి దాడులకు తెగబడవచ్చని నిఘా సంస్థలు కేంద్ర హోంశాఖకు నివేదిక సమర్పించాయి. దాంతో హోంశాఖ అన్ని రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది.అయితే ఆ ఉగ్రవాదులలో కొంతమంది సరిహద్దుల దాటి భారతభూభాగంలో ప్రవేశించగా.. మరికొందరు సముద్ర మార్గాన దేశంలోకి చొరబడే అవకాశముందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఉగ్రదాడులు డ్రోన్లు, ఐఈడీ బాంబుల లాంటి భారీ పేలుడు చేసే పదార్థాల వాడకంతో జరగవచ్చని, సముద్ర తీర ప్రాంతాల్లో మరింత నిఘా అవసరమని సూచనలు ఇచ్చింది. అంతేకాకుండా, రైల్వే వ్యవస్థపై కూడా ఉగ్రదాడుల ప్రమాదం ఉన్న నేపథ్యంలో.. నిఘా సంస్థలు ప్రత్యేకంగా రైల్వే శాఖను కూడా హెచ్చరించాయి.వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జరుగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారాయి.రెండు రోజులుగా పెద్ద ఎత్తున జరిగిన ఆందోళనల నేపథ్యంలో ముగ్గురు ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం జరిగిన హింసాత్మక ఘటనల్లో ఇద్దరు మరణించగా, శనివారం జరిగిన కాల్పుల్లో మరొకరు మృతిచెందినట్టు సమాచారం. మరణించిన ఇద్దరిలో తండ్రి కొడుకులు ఉన్నారని సమాచారం. ఈ విషయాన్ని లా అండ్ ఆర్డర్ శాఖకు చెందిన అడిషనల్ డైరెక్టర్ జనరల్ జావేద్ షమీమ్ వెల్లడించారు. ముస్లింలు అధికంగా నివసించే ముర్షిదాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 118 మందిని అరెస్ట్ చేసినట్టు ఆయన పేర్కొన్నారు.వక్ఫ్ చట్ట వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు హింసాత్మక రూపం తీసుకున్న నేపథ్యంలో.. కోల్‌కతా హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. నిరసనాకారులను కట్టడి చేయడానికి చర్యలు తీసుకోవాలని, కేంద్ర బలగాలను మోహరించాలని ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా హింసాత్మక ఘటనలు నమోదైన జంగీపూర్ ప్రాంతంలో కేంద్ర బలగాలను తక్షణం దింపాలని స్పష్టంగా పేర్కొంది.ఈ పరిణామాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందించారు. వక్ఫ్ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయబోమని స్పష్టంగా తెలియజేశారు. "ప్రజలకు నా విజ్ఞప్తి – రాష్ట్రంలోని అన్ని మతాలవారూ శాంతి పాటించండి. ఎవరూ ఉద్రిక్త పరిస్థితులను సృష్టించకండి. రాష్ట్రంలో ఏవైనా హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటే, ఆ ప్రభావం చివరకు ప్రజలపైనే ఉంటుంది. హింస ఏ వర్గానికి, మతానికి, కులానికీ మేలు చేయదు. ప్రతీ మనిషి జీవితం అమూల్యం, దాన్ని గౌరవించాలి" అని ఆమె వ్యాఖ్యానించారు.

# పన్నీర్ సెల్వం కొత్త పార్టీ...

**చెన్నై, ఏప్రిల్ 14, ( వెలుతురు)**
అన్నాడీఎంకే నుంచి బహిష్కరణకు గురైన తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఓ. పన్నీర్ సెల్వం కొత్త పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. పన్నీర్ సెల్వం రెండు సార్లు తమిళనాడు సీఎంగా పనిచేశారు. 2001లో అక్రమాస్తుల కేసులో జయలలిత అరెస్టయిన సందర్భంగా అనూహ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. 2016లో జయలలిత ఆస్పత్రిలో ఉండగా మరోసారి సీఎంగా పనిచేశారు ఓపిఎస్. జయలలిత మరణం తర్వాత అనూహ్యంగా సీఎం పదవిని దక్కించుకున్నారు పళనీస్వామి. అప్పటి నుంచి అన్నాడీఎంకేలో.. ఓపిఎస్ వర్సెస్ ఈపిఎస్‌గా నడిచింది. పార్టీనీ దక్కించుకునేందుకు పన్నీర్ సెల్వం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. జయలలిత మరణం తర్వాత డీఎంకే విజయంతో.. అన్నాడీఎంకే కాస్త ఆదరణ తగ్గింది. ఇదే సమయంలో పార్టీపై పట్టుసాధించి AIDMK చీఫ్‌గా కొనసాగుతున్నారు పళనీస్వామి. ఇద్దరి మధ్య గొడవల కారణంగా.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పన్నీర్ సెల్వంను బహిష్కరించారు పళనీ. దాంతో 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేశారు.తమిళనాడులో రెండు బలమైన సామాజిక వర్గాలున్నాయి. దేవర్, గౌండర్ సామాజిక వర్గాలే ఏఐడీఎంకే ఓటు బ్యాంక్‌గా ఉన్నాయి. దేవర్ సామాజిక వర్గానికి చెందిన నేత పన్నీర్ సెల్వం. దీంతో.. ఆయనకు ఏఐడీఎంకేలో అత్యధిక ప్రాధాన్యత ఏర్పడింది. గౌండర్ సామాజిక వర్గానికి చెందిన నేత పళనీస్వామి. ఓపీఎస్ బహిష్కరణతో.. దేవర్ సామాజిక వర్గం ఏఐడీఎంకేకు దూరమైందనే వాదన ఉంది. బహిష్కరణ తర్వాత.. తిరిగి అన్నాడీఎంకేలోకి రావాలని ప్రయత్నించారు పన్నీర్ సెల్వం. కానీ.. పళనీ, ఓపీఎస్ ప్రయత్నాలను తిప్పికొట్టారు. ఇటీవల అన్నాడీఎంకే నుంచి బీజేపీలో చేరిన దేవర్ సామాజికవర్గానికి చెందిన నైనార్ నాగేంద్రన్.. తాజాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.



తమిళనాడులో బీజేపీ–ఏఐడీఎంకే కలిసి పోటీ చేయాలని నిర్ణయించడం, పళనీని సీఎం అభ్యర్థిగా ప్రకటించడం వేగంగా జరిగిపోయాయి.భారతీయ జనత పార్టీతో పొత్తు కారణంగా.. దేవర్ వర్గాన్ని అన్నాడీఎంకేకు దగ్గర చేసుకునేందుకు నైనార్ నాగేంద్రన్ రూపంలో మంచి అవకాశం లభించింది. ఓపిఎస్ రీ ఎంట్రీ ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఈపిఎస్.. లెక్క సరిపోతుందని చెప్తున్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనలో పన్నీర్ సెల్వంకు అపాయింట్మెంట్ దక్కింది. పళనీ ఒత్తిడితో చివరి నిమిషంలో మోదీ అపాయింట్మెంట్ రద్దయింది.దీంతో ఓపిఎస్ ముందు రెండే ఆప్షన్లు ఉన్నాయి. ఒకటి బీజేపీలో చేరడం, రెండు సొంతంగా పార్టీ ఏర్పాటు చేయడం. బీజేపీతో ఏఐడీఎంకే పొత్తుతో.. కాషాయ పార్టీలో పన్నీర్ చేరేందుకు పళనీ అడ్డుగా ఉన్నారు. ప్రధాని అపాయింట్‌మెంట్‌నే రద్దు చేయించిన పళనీ.. పన్నీర్‌ను బీజేపీలో చేర్చుకుంటే.. పొత్తు నుంచి బయటకు వస్తామని హెచ్చరించినట్లు తెలుస్తోంది. దీంతో బీజేపీ కూడా ఓపీఎస్‌ను లైట్ తీసుకుంటోంది.ఇక చివరి ఆప్షన్‌గా సొంత పార్టీ ఏర్పాటు చేయాలని పన్నీర్ సెల్వం నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఢిల్లీలో పార్టీ రిజిస్ట్రేషన్ పనుల్లో ఓపిఎస్ తరపు నాయకులు బిజీగా ఉన్నారు. ఇప్పటికే విజయ్ పార్టీతో ఈసారి ఎలక్షన్స్‌లో తమిళనాట ట్రై యాంగిల్ ఫైట్ ఉండే అవకాశం ఉంది. ఇప్పుడు ఓపీఎస్ కూడా పార్టీ పెడితే.. ఓట్లు భారీగా చీలే అవకాశం ఉంది. పన్నీర్ వర్సెస్ పళనీగా తమిళనాడు రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి..!

## విజయగణపతి దేవాలయంలో ఘనంగా ధ్వజస్థంభ పునః ప్రతిష్ఠ మహోత్సవం...



**వెలుతురు, హైదరాబాద్ 14ఏప్రిల్:**
నల్లకుంటలోని టిఆర్టి కాలనీలోని విజయగణపతి దేవాలయంలో నూతన ధ్వజ స్థంభ పునః ప్రతి ష్టాపన మహోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఉదయం



7గంటల నుంచి ప్రధాన అర్చకులు నాగేంద్రశర్మ ఆధ్వర్యంలో గోపూజ, మంటపా రాధన, ప్రత్యేక హోమాలు నిర్వహించి వేదపండితుల వేదమంత్రాల నడుమ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విజయ గణపతి కళ్యాణం వేడుకగా నిర్వ హించారు. అనంతరం మహా అన్న దాన కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి చిన్న, పెద్ద అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ప్రతిష్ట కార్యక్రమానికి పా ల్గొని స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆల య కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్, సభ్యులు నాగరాజు, రమేష్ ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన వారికి భక్తులు, పలువురు ప్రముఖులు అ భినందనలు తెలిపారు. గత మూడు రోజుల పాటు జరిగిన నూతన ధ్వజ స్థంభ పునః ప్రతిష్టాపన మ హోత్సవ కార్యక్రమాల్లో..ధ్వజస్తంభ దాతలు డాక్టర్ శ్రీనివాసరెడ్డి–సునీత దంపతులు, కుమార్తె సత్తి కాన్సిక, నల్లమిల్లి పేదరామ కృష్ణారెడ్డి, భవా ని దంపతులు హోమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారు ధ్వజస్తంభ కార్యక్రమానికి, సహాయ సహకారాలు అందించిన దాతలను ఘనంగా సత్కరించి, అభినందన లు తెలిపారు.

## అన్ని దానాల కంటే రక్తదానం గొప్పది

*రావిరాలలో రక్తదాన శిబిర కార్యక్రమంలో తూర్పు అనిత జయరాజ్....*



**వెలుతురు,తుక్కుగూడ 14ఏప్రిల్:**
అన్ని దానాల కంటే రక్తదానం ఎంతో గొప్పదని తుక్కుగూడ మాజీ కౌన్సిలర్ తూర్పు అనిత జయరాజ్ అన్నారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయం తిని పురస్కరించుకొని యంగ్ పవ ర్, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో సోమవారం రా విరాల గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి తూర్పు అనిత జయరాజ్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, అ నంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా అనిత జయ రాజ్ మాట్లాడుతూ...డా. అంబేద్కర్ యావ త్ దేశానికి స్ఫూర్తిప్రదాత అని ఆ యన దేశానికి చేసిన సేవలు మరు వలేనివన్నారు. అలాంటి మ హనీ యుడి జయంతి సందర్భంగా రక్తదా న శిబిరం ఏర్పాటు చేయడం అభి నందనీయం అన్నారు. 18–55 ఏళ్ల మధ్య వయస్సు గల వ్యక్తులు, 45 కిలోలకు పైగా బరువు ఉన్న ప్రతీఒ క్కరు మూడునెలల కోసారి రక్తదా నం చేయాలన్నారు. రక్త దానం చే యడం వల్ల ప్రతిఒక్కరూ ఆరోగ్యం గా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలేటి బా బయ్యా, జెల్లల లక్ష్మయ్య, దానని రాజు, పొట్టోళ్ళ నర్సింహా, కోటగా ళ్ళ రాజ్ కుమార్,కిన్నెరా భాస్కర్, కోట గాళ్ళ రంజిత్, ఎం రాజు, భూ షణ్ గ్రామం లోని యువజన సం ఘాల పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# హిట్ యూనివర్స్‌లో హిట్ ద థర్డ్ కేస్

హిట్' యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న సరికొత్త చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్' నాని కథానాయకుడిగా శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈసినిమా సిద్ధమవుతోంది. శ్రీనిధి శెట్టి కథానాయిక. ఇందులో నాని పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో అర్జున్ సర్కార్‌గా కనిపించనున్నారు. తాజాగా ఈసినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. వరుస హత్యలు.. అర్జున్ వాటిని ఎలా ఛేదించాడు అనే కోణంలో ఈ సినిమా సాగనుందనేది ప్రచార చిత్రాలు చూస్తే తెలుస్తోంది. అర్జున్ సర్కార్‌గా నాని సంభాషణలు, నటన విశేషంగా ఆకట్టుకునేలా ఉన్నాయి. 'హిట్ 1, 2'తో పోలిస్తే ఇది చాలా వైల్డ్‌గా ఉన్నట్లు అర్థమవుతోంది. వేసవి కానుకగా మే 1న ఇది విడుదల కానుంది. ఇక ట్రైలర్ విడుదల కార్యక్రమం వైజాగ్‌లో వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాని పాల్గొని అభిమానులతో ముచ్చటించారు. సినిమా విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమా తప్పకుండా విజయాన్ని అందుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. వైజాగ్‌తో తనకు ఉన్న అనుబంధం గురించి మాట్లాడారు. ఈ ప్రాంతవాసులు తనని అల్లుడిగా చూస్తుంటారని చెప్పారు. అభిమానులను ఉద్దేశించి మీ ఎనర్జీ చూస్తుంటే సాయంత్రం వరకూ ఇక్కడే ఉండాలని ఉంది. 15 ఏళ్ల క్రితం నా పెళ్లికి ముందు ఒక అమ్మాయిని కలవడానికి వైజాగ్ వచ్చేవాడిని. ఆ తర్వాత ఆమెనే పెళ్లి చేసుకున్నా. గత 15 ఏళ్ల నుంచి మిమ్మల్ని కలవడానికి వస్తున్నా. అప్పుడు వచ్చిందీ ప్రేమ కోసమే.. ఇప్పుడు వస్తోందీ ప్రేమ కోసమే. ఇక్కడి వారితో అంతటి అనుబంధం ఏర్పడింది. వేరే ఊర్లకు వెళ్తే అక్కడివారు నన్ను ఒక అన్న లేదా తమ్ముడిలా చూస్తారు. కానీ వైజాగ్ వాళ్లు మాత్రం నన్ను అల్లుడిలాగే చూస్తారు. అది నాకెంతో ప్రత్యేకంగా అనిపిస్తుంది. మేమంతా ఒక అద్భుతమైన చిత్రాన్ని అందించనున్నాం. ఇది కొత్త జానర్ సినిమా. మే 1వ తేదీన మనం గెలుస్తాం. నాని యాక్షన్ సినిమాలు చేయాలని కోరుకునే వారంతా ఒకటో తేదీ థియేటర్లకు వచ్చేయండి. నాని లవ్ స్టోరీలు, ఫీల్‌గుడ్, ఫన్ చిత్రాలు చేయాలనుకునేవారు ఆరోజు కాస్త జాగ్రత్తగా ఉండండి. నాని అన్నిరకాల చిత్రాల్లో యాక్ట్ చేయాలనుకునే వారు మా చిత్రాన్ని ఎంజాయ్ చేయండని సరదాగా అన్నారు.




# తల్లీ తరయులుగా విజయశాంతి, కళ్యాణ్ రామ్

విజయశాంతి, నందమూరి కల్యాణ్‌రామ్ తల్లీ కుమారులుగా నటించిన సినిమా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో ఇది రానుంది. ఏప్రిల్ 18న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో దర్శకుడు మీడియాతో ముచ్చటించారు. విజయశాంతితో ఫైట్స్ చేయించడానికి ఎలా ఒప్పించారని అడగ్గా.. కథ వినగానే 'నేను రెడీ' అని చెప్పారు. తన పాత్రలో కొన్ని మార్పులు చెప్పారు. ఒక సన్నివేశంలో ఆమె బురదలో 2 గంటలు ఉండాలి. ఆ సీన్ తర్వాత ఆమెకు జ్వరం వచ్చింది. అయినా తర్వాత సన్నివేశంలో అలానే నటించారు. అమ్మ కోసం మనం ఎన్ని త్యాగాలు చేయొచ్చు అనేది చూపించాం. క్లైమాక్స్‌లో కన్నీళ్లు ఆగవు అంటే కథ విషాదాంతం అవుతుందని కాదు.. ఎమోషన్స్ అలా ఉంటాయి. మొదట మాస్ సినిమా చేయాలని అనుకున్నా. హీరో పాత్ర రాసుకున్న తర్వాత తల్లి పాత్ర రాశా. అమ్మ పుట్టినరోజు ఎంత ముఖ్యం అనే పాయింట్ తీసుకొని కథ రాసుకున్నా. ఆ క్యారెక్టర్ పవర్‌ఫుల్‌గా ఉండాలని విజయశాంతిని తీసుకున్నాం. ఆవిడ కూడా సలహాలు ఇచ్చారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్, విజయశాంతి ఇద్దరూ సినిమాపై ప్రశంసలు కురిపించారు. వాళ్లు సినిమాను చూశారు. కనెక్ట్ అయ్యారు. ఈ సినిమాలో భావోద్వేగాలు హైలైట్. ఇది కామెడీ, యాక్షన్ సినిమా అని నేను చెప్పను. ఎమోషనల్ మూవీ. పాటలు కూడా ఎక్కువ ఉండవు. నిర్మాతలు కూడా చాలా సపోర్ట్ చేశారు. ఎక్కడా రాజీపడలేదు. అర్జున్ సన్నాఫ్ వైజయంతి'లో ఆడియన్స్‌కు ఏం చూపించనున్నారు? తల్లీ కుమారులు ఎలా ఉండాలో చూపించాం. కొంత వయసు వచ్చాక అమ్మ తనకు సంబంధించిన విషయాలు మర్చిపోతుంది. ఆ విషయాలు మనం గుర్తుపెట్టుకోవడం ఎంత ముఖ్యమో చూపించాం. మన చిన్నప్పుడు అమ్మ మన పుట్టినరోజు సెలబ్రేట్ చేయించడం సెలబ్రేషన్.. మనం పెద్ద అయ్యాక అమ్మ పుట్టినరోజును సెలబ్రేట్ చేయడం ఎమోషన్. ఇందులో కల్యాణ్ రామ్, విజయశాంతి ఇద్దరూ పోటీపడి నటించారని వివరించారు.



# ఇప్పట్లో పెళ్లి ప్రస్తావన లేదు

## - తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు ఒకప్పుడు టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఇటీవల పెద్దగా అవకాశాలు దక్కించుకోలేకపోతున్న ఈ భామ ఐటమ్ సాంగ్స్ చేస్తూ అదరగొడుతుంది. అయితే తమన్నా కొద్ది రోజులుగా విజయ్ వర్మతో రిలేషన్‌లో ఉంది. కాని ఇటీవల అతనికి బ్రేకప్ చెప్పినట్టు సమాచారం. విజయ్ వర్మతో డేటింగ్ వరకు ఓకే, పెళ్ళికి సిద్ధంగా లేనని చెప్పడంతో అతనితో తమన్నా బ్రేకప్ చేసుకుందని వార్తలు వినిపించాయి. అయితే తమన్నా ఇప్పుడు ఓదెల2 చిత్ర ప్రమోషన్స్‌తో బిజీగా ఉంది. ఇందులో శివశక్తి రోల్‌లో డిఫరెంట్ పాత్రలో కనిపించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పెళ్లిపై అడిగిన ప్రశ్నకు ఆమె స్పందించారు. మీరు పెళ్లెప్పుడు చేసుకోబోతున్నారని ఇంటర్వ్యూలో అడగ్గా.. ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదని చెప్పుకొచ్చింది. తమన్నా సమాధానం విని అందరు ఆశ్చర్యపోతున్నారు. ఇక తమన్నా కొంతకాలంగా బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో ప్రేమలో మునిగి తేలింది.. వీరిద్దరికీ బ్రేకప్ అయ్యిందంటూ వార్తలు హల్చల్ చేశాయి. దీనిపై ఇద్దరూ ఇప్పటివరకూ స్పందించలేదు. ఇటీవల వేర్వేరుగా ఈ ఇద్దరు ఫంక్షన్స్ కి , పార్టీలకి హాజరవుతున్నారు. దీంతో వారిద్దరు విడిపోయారని భావిస్తున్నారు. ఇటీవల సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు సైతం ఇద్దరికీ బ్రేకప్ అయ్యిందనే వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. ఆఫర్లు లేకపోవడంతోనే చిన్న సినిమాల్లో నటిస్తున్నారా? అనే ప్రశ్నకు తమన్నా బదులిస్తూ.. తన దృష్టిలో చిన్న సినిమా, పెద్ద సినిమా అని ఉండదని.. కంటెంట్ బాగుంటే పెద్ద సినిమా అవుతుందని.. లేకుంటే చిన్న సినిమా అవుతుందని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకూ సినిమాల్లో అమ్మాయిల్ని దాక్టర్‌గా, పోలీస్ ఆఫీసర్‌గా డిఫరెంట్ రోల్స్‌లో చూశాం. కానీ శివశక్తి రోల్‌ను ఎవరూ స్క్రీన్‌పై చూపించలేదు. ఇది ఓ పెద్ద బాధ్యత. శివశక్తులు ఎలా ఉంటారో ప్రజలకు తెలియాలి. ఈ సినిమా చూస్తే అసలు ఎందుకు తీశామో వారికి అర్థమవుతుందని చెప్పారు.



# ప్రేతాత్మకు, పంచాక్షరీ మంత్రానికి మధ్య కథే ఓదెల-2

తమన్నా ప్రధాన పాత్రలో అశోక్ తేజ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఓదెల 2'. ఏప్రిల్ 17న ప్రేక్షకుల ముందుకురానుంది. విజయవంతమైన 'ఓదెల రైల్వేస్టేషన్'కు సీక్వెల్‌గా రానున్న చిత్రమే 'ఓదెల 2' ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు సంపత్ నంది కథను అందించారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ప్రేతాత్మకు, పంచాక్షరీ మంత్రానికి మధ్య జరిగిన కథే ఈ సినిమా అని అన్నారు. మా నాయనమ్మ శివశక్తి. 98 ఏళ్ళ జీవించారు. ఆవిడని దగ్గర నుంచి చూశాను. శివశక్తుల గురించి బాగా తెలుసుకొని ఈ కథను రాశాను. కాస్ట్యూమ్స్ కోసం చాలా పరిశోధించాం. తమన్నా ఈ సినిమాలో మేకప్ లేకుండా నటించారు. (గ్రాఫిక్స్ హైలైట్ కానుంది. 'ఓదెల రైల్వేస్టేషన్' సమయంలో నేను దర్శకుడిగా బిజీగా ఉన్నాను. అందుకే ఆ సినిమాకు దర్శకత్వం వహించలేకపోయాను. అశోక్ నాకు స్నేహితుడే. ఇలాంటి కథ రాస్తానని నేను కూడా అనుకోలేదు. ఒకేసారి మూడు భాషల్లో విడుదల చేయాలని అనుకున్నాం. తెలుగులో సెన్సార్ అయిపోయింది. మిగతా భాషల్లో సెన్సార్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. దీన్ని రూపొందించడంలో నిర్మాత ఎక్కడా రాజీ పడలేదు. కాశీలో సినిమాను ప్రకటిద్దాం అని అడగ్గానే ఓకే అన్నారు. కుంభమేళాలో టీ-జర్ లాంఛ్ చేద్దామంటే అంగీకరించారు. అన్నిటికీ చాలా సహకరించారు. సంకల్ప బలంతో మంచి సినిమాను తెరకెక్కించాము కాబట్టే లెక్కలు (బిజినెస్) అన్నీ కూడా సినిమాకు ముందే సెట్ అయ్యాయి. సినిమా షూటింగ్ జరిగినన్ని రోజులు తమన్నా (శుశవశతశ) ఎన్నో నియమాలు పాటించారు. చెప్పులు వేసుకోలేదు. మాంసాహారం తీసుకోలేదు. ఎండలో చెప్పులు లేకుండా నటించారు. సాయంత్రానికి కాళ్లు బొబ్బలు ఎక్కాయి. టీ-మ్‌లోని వారంతా కష్టపడ్డారు. అందరికంటే తమన్నా ఎక్కువ శ్రమించారు' అని చెప్పారు. ఇలాంటి సినిమాను రూపొందించాలంటే సవాళ్లు ఎదురవుతాయేమో అనుకున్నాను. షూటింగ్ మొత్తం ప్రశాంతంగా పూర్తయింది. కుంభమేళాలో ఈవెంట్ జరగడం కూడా దేవుడి దయగానే భావిస్తున్నా. భవిష్యత్తులో శివుడిపై మరో సినిమా చేస్తాను. నేను నమ్మే సిద్ధాంతాలతో రూపొందిస్తాను' అని సంపత్ నంది తెలిపారు.




# ఆలోచించి సినిమా చేస్తా

## నెటిజన్ కామెంట్స్‌కు నిధి ఘాటు రిప్లై

సోషల్ మీడియాలో సెలబ్రిటీల మీద అప్పుడప్పుడూ నెటిజన్లు ఇష్టంది పెట్టే కామెంట్లు చేయడం మనం చూస్తూనే ఉంటాం. కొన్ని సార్లు సెలబ్రిటీలు వాటిని సీరియస్ గా తీసుకుని స్పందిస్తూ ఉంటారు. ఇప్పుడు నిధి అగర్వాల్ కూడా ఇలాగే సీరియస్ గా స్పందించింది. తాజాగా ఓ పేజీలో నిధి గురించి పోస్టు చేశారు. దానిపై ఓ నెటిజన్ స్పందిస్తూ.. నిధి అగర్వాల్ ను శ్రీలీలతో పోలుస్తూ కామెంట్ చేశాడు. శ్రీలీల ఇప్పటికే చాలా సినిమాలు చేస్తోంది.. నిధి మాత్రం ఇస్మార్ట్ శంకర్ తర్వాత ఏం చేసింది అంటూ ప్రశ్నించాడు. ఈ కామెంట్ కు స్వయంగా నిధి అగర్వాల్ సీరియస్ గా స్పందిస్తూ అతనికి లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చి పడేసింది. ఆమె స్పందిస్తూ.. 'ఇస్మార్ట్ శంకర్ తర్వాత హీరో సినిమా చేశాను. తమిళంలో మూడు సినిమాలు చేశాను. హరిహర వీరమల్లు సినిమాకు సైన్ చేశాను. ఆత్మతో సినిమాలు చేయాలని లేదు. ఆలోచించి మంచి సినిమాలు చేయాలని చూస్తున్నాను. నా గురించి నువ్వు అంత -టెన్షన్ పడకు. నీ పని చూసుకో బ్రదర్' అంటూ కౌంటర్ ఇచ్చింది నిధి అగర్వాల్. ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నిధి అగర్వాల్ నుంచి త్వరలోనే హరిహర వీరమల్లు సినిమా రాబోతోంది. దానిపై మంచి అంచనాలు ఉన్నాయి. ఇది పాన్ ఇండియా సినిమాగా వస్తోంది. ఇది హిట్ అయితే నిధికి మళ్లీ అవకాశాలు పెరిగే ఛాన్స్ ఉంటుంది.



## శ్రీవారిని దర్శించుకున్న పవన్ సతీమణి

- కుమారుడికి ప్రాణాపాయం తప్పడంతో మొక్కులు



**తిరుమల,ఏప్రిల్14( వెలుతురు):**
ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వేకువ జామున శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు ఆమెకు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆ తర్వాత అన్నా లెజినోవా అఖిలాండం వద్దకు చేరుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద తితిదే అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. తమ కుమారుడు మార్క్ శంకర్ అగ్ని ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో బయటపడటంతో అన్నా లెజినోవా శ్రీవారి దర్శనానికి వచ్చారు. ఆదివారం సాయంత్రమే ఆమె తిరుమలకు చేరుకున్నారు. స్థానిక గాయత్రీ నిలయంలో ఆమె బస చేశారు. క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ.. తొలుత ఆమె శ్రీభూవరా హస్వామి ఆలయం వద్దకు చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీపద్మావతి విచారణ కేంద్రం వద్ద ఉన్న కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. అన్యమతస్థురాలు కావడంతో మొదట అతిథిగృహంలో డిక్లరేషన్‌పై సంతకం చేశారు.

## రౌడీషీటర్ దారుణ హత్య

**హైదరాబాద్,ఏప్రిల్14( వెలుతురు):**
హైదరాబాద్ పాతబస్తీలో ఓ రౌడీషీటర్ దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని వ్యక్తులు అతడిని నడిరోడ్డుపై కత్తులతో పొడిచి హత్యచేశారు. ఫలక్‌నుమా రౌడీ షీటర్ మసీయుద్దీన్‌ను గుర్తు తెలియని వ్యక్తి హత్యచేశారు. ఆదివారం రాత్రి రెయిన్ బజార్‌లో అతనిపై కత్తులతో దాడిచేసి చంపేశారు. అయితే పాత కక్షల కారణంగా అతడి ప్రత్యర్థులే యుద్దీన్‌ను హత్యచేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కాగా, మసీయుద్దీన్‌కు మూడు రోజుల క్రితమే పెండ్లి అయినట్టు తెలుస్తున్నది.

## ఆస్పత్రి నిర్మాణానికి లోకేశం శంకుస్థాపన

- హామీ నిలబెట్టుకున్నందుకు స్థానికుల హర్షం

**మంగళగిరి,ఏప్రిల్14( వెలుతురు):**
మంత్రి నారా లోకేశ్ మరో హామీని నిలబెట్టుకొన్నారు. పాదయాత్రలో చెప్పినట్లుగా మంగళగిరి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రికి ఆయన ఆదివారం శంకుస్థాపన చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఒక్కో హామీని నెరవేరుస్తున్నారని మంత్రిని అభినందించారు. చినకాకానిలో ఆయన ఆసుపత్రికి భూమి పూజ చేశారు. ఏడున్నర ఎకరాల్లో ఈ ఆసుపత్రిని నిర్మించ నున్నారు. అందుకోసం రూ. 52 కోట్లు ఖర్చు చేయనున్నారు. దేశంలోనే అత్యున్న స్థాయిలో ఈ ఆసుపత్రి ఉండాని లోకేశ్ ఆకాంక్షించారు. ఏడాదిలోపు ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రికి ధీటు-గా ఈ 100 పడకల ఆసుపత్రి ఉంటుందన్నారు.

# తరచూ అగ్నిప్రమాదాలు

- ఆందోళనలో స్థానిక ప్రజలు

**అనకాపల్లి,ఏప్రిల్14( వెలుతురు):**



అనకాపల్లి పరిసరాల్లో తరచూ అగ్నిప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. లోపభూయిష్టమైన పర్యవేక్షణతో అనకాపల్లి జిల్లాలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదాల ఘటనలు మరవక ముందే అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో ఆదివారం బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించి ఎనిమిది మంది మృతి చెందడంతో ఒక్కసారిగా జిల్లా ప్రజలు ఉలిక్కిపడ్డారు. 2015లో ఎస్.రాయవరం మండలం గోకులపాడులో ఏడుగురు, 2022లో సబ్బవరం మండలం చిన్నయాతపాలెంలో ముగ్గురు దుర్మరణం చెందారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో ప్రమాదాలు చోటు-చేసుకుంటున్నా ప్రమాద నివారణ చర్యలు, నియంత్రణ పద్ధతులు పాటించడం లేదు. బాణసంచా వ్యాపారం లాభసాటిగా ఉండడంతో కొంతమంది తయారీ కేంద్రాలకు అనుమతులు తీసుకుంటు-న్నారు. అయితే. అనుమతుల జారీకి ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశీలించడంలో అధికార యంత్రాంగం వైఫల్యం కొట్టిచ్చినట్లు- కనబడుతోంది. రెవెన్యూ, కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖ, విద్యుత్ భద్రత వంటి పలు అంశాలను తరచూ పర్యవేక్షించాల్సి ఉంది. తమకున్న పలుకుబడితో అనుమతులు ఇవ్వడమే తప్ప, దాని నిర్వహణపై అధికారులు కనీస పర్యవేక్షణ చేయడం లేదు. ఫలితంగా ప్రమాదాలు చోటు-చేసుకుంటు-న్నాయి. బాణసంచా తయారీలో పొటాషియం, నైట్రేట్, సల్ఫర్ వంటి పేలుడు లక్షణాలు ఉన్న రసాయనాలను వినియోగిస్తున్నప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. వెంటిలేషన్ ఉండాలి. రసాయనాల మిశ్రమంలో సరైన శిక్షణ కార్మికులకు ఇవ్వకుండా పనిలో పెట్టు-కోవడం కూడా ప్రమాదాలకు దారి తీస్తోంది. అనకాపల్లి జిల్లాలోని కశింకోట, కొత్తకోట, రాంబిల్లి, యలమంచిలి, నర్సీపట్నం, ఎస్.రాయవరం, సబ్బవరం ప్రాంతాల్లో అనధికారికంగా బాణసంచా కేంద్రాలు నడుస్తున్నాయి. స్థానిక పోలీసు, రెవెన్యూ అధికారులతో ఉన్న సంబంధాలతో వాటి నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఊరికి దూరంగా పొలాలు, కొబ్బరి తోటల్లో షెడ్లు ఏర్పాటు-చేసుకొని ఈ తరహా కేంద్రాలు నిర్వహిస్తున్నారు. పేలుడు పదార్థాల చట్టం 1884 ప్రకారం రూపొందించిన నియమాలను నిర్వాహకులు పాటించడం లేదు. తయారీ లైసెన్సు, నిల్వ లైసెన్సు, విక్రయం, రవాణా వంటి లైసెన్సులు తీసుకోవాల్సి ఉన్నా ఆ నిబంధనలు పాటించకుండానే బాణసంచా వ్యాపారం సాగిస్తున్నారు.

ఫార్మా పరిశ్రమల్లో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ జరిగిన ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. అచ్యుతాపురం సెజ్‌లోని వివిధ కంపెనీల్లో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు కార్మికులు, విష్ణు కెమికల్‌లో ఒకరు, పరవాడలోని విశాఖ ఫార్మా సిటీ-లో శాంపిల్స్ సేకరిస్తుండగా ల్యాబ్ -టె-క్నీషియన్ మరణించారు. అనేక కంపెనీల్లో జరిగిన ప్రమాదాలతో ఇతర రాష్ట్రాలకు చెందిన కాంట్రాక్టు కార్మికులు గాయపడ్డారు. యాజమాన్యాలు భద్రత ప్రమాణాలు పాటించకపోవడం, కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వకపోవడంతో ప్రమాదాల పాలయ్యారు.

## దేశ నిర్మాణంలో అంబేడ్కర్ పాత్ర చిరస్మరణీయం

- నివాళి అర్పించిన మంత్రులు

**అమరావతి,ఏప్రిల్14( వెలుతురు):**
భారత రాజ్యాంగ నిర్మాత బీ ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి మంత్రులు నివాళి అర్పించారు. రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ నివాళులు అర్పించారు. భారత దేశ అగ్రగణ్య మేధావుల్లో బీఆర్ అంబేద్కర్ ఒకరని స్మరించుకున్నారు. ఆధునిక భారత దేశ నిర్మాణంలో ఆయనది చాలా కీలక పాత్ర అని గుర్తుచేసుకున్నారు. దేశంలోని పౌరులందరికీ సమానత్వం, గౌరవం కల్పించాలని పరితపించారని అన్నారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం నిరంతం పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని తెలిపారు. సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా గళమెత్తిన



ఉద్యమకారుడని చెప్పారు. మహిళలు, కార్మికుల హక్కుల సాధన కోసం ముందుండి నడిచిన నేత అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, ఆదర్శాలు నేటికి కూడా ఎంతో ఆచరణీయమని ప్రశంసించారు. రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి నివాళి అర్పించారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం, సమాజంలోని రుగ్మతలపై అంబేద్కర్ తన చివరి శ్వాస వరకు పోరాడారని తెలిపారు. రాజ్యాంగ ఫలాలతో బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. అంబేద్కర్ ది విగ్రహం కాదు దళితుల ఆత్మ గౌరవానికి చిహ్నమని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని అన్నారు. పీ4తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేసేందుకు చంద్రబాబు పాటు-పడుతున్నారని చెప్పారు. అంబేద్కర్ కలలు కన్న సమాజం కూటమి పాలనతోనే సాధ్యమని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఉద్ఘాటించారు.






Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com